

# ఎల్లో సింగం
YELLOW SINGAM



డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 195 | పేజీలు 11 | వేల 4/- | ఆదివారం 13 జూలై 2025


# 15, 16 తేదీల్లో ఢిల్లీలో చంద్రబాబు

## - రాష్ట్ర అభివృద్ధిపై కేంద్రంలో ఫోకస్

- కేంద్రంతో కసరత్తు.. రాష్ట్ర ప్రాజెక్టులకు బలం తెచ్చే చంద్రబాబు ఢిల్లీ యాత్ర
- ప్రాజెక్టుల భవితపై దిల్లీలో నడిచే తుది మాటలు!
- దిల్లీకి చంద్రబాబు దౌత్య దౌడ్యం
- నిధులు, అభివృద్ధిపై కీలక చర్చలు
- పీవీ నివాళితో ప్రారంభం
- కేంద్ర మంత్రులతో అభివృద్ధి అజెండా!
- బనకచర్ల నుంచి బిజినెస్ మీట్ దాకా
- చంద్రబాబు ఢిల్లీ పర్యటన గణనీయంగా
- కేంద్ర మంత్రుల వెంట వేసే విజయబాట
- చంద్రబాబు అపాయింట్‌మెంట్ డైరీ హైవోల్టేజ్

**అమరావతి, జూలై 12(ఎల్లో సింగం):**

ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించనున్నారు. ఈ నెల 15,16వ తేదీల్లో దేశ రాజధాని ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులతో భేటీ సహా వేర్వేరు కార్యక్రమాలకు ముఖ్యమంత్రి హాజరుకానున్నారు. రాష్ట్రంలో చేపడుతోన్న వివిధ ప్రాజెక్టులు, కేంద్ర గ్రాంట్లపై సీఎం వారితో చర్చించనున్నారు. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, మంత్రులు అశ్వినీ వైష్ణవ్, సీఆర్ పాటిల్, మన్సుఖ్ మాండవీయ, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్ తదితరులతో సీఎం తన ఢిల్లీ పర్యటనలో భేటీ కానున్నారు. రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులు, వాటికి అవసరమైన నిధులు, పోలవరం- బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు సహా వేర్వేరు అంశాలపై సీఎం కేంద్ర మంత్రులతో చర్చించనున్నారు. అలాగే గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించిన పనుల గురించి కూడా ఆయా మంత్రిత్వ శాఖతో సీఎం చర్చలు జరుపనున్నారు. 15వ తేదీ ఉదయం అమరావతి నుంచి ఢిల్లీ వెళ్లనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు మధ్యాహ్నం కేంద్ర హెూంమంత్రి అమిత్ షాతో భేటీ కానున్నారు. అదే రోజు కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్, ఢిల్లీ మెట్రో రైల్ ఎండీలతోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం కానున్నారు. సాయంత్రం 4.30 గంటలకు ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం లైబ్రరీలో జరుగనున్న మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సంస్మరణ కార్యక్రమంలో పాల్గొని సీఎం ప్రసంగించనున్నారు. 16వ తేదీన కేంద్ర కార్మిక ఉపాధి కల్పనా మంత్రి మన్సుఖ్ మాండవీయతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. అనంతరం నార్త్ బ్లాక్ లో కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్, ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ తో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా భేటీ కానున్నారు. సాయంత్రం భారత పరిశ్రమల సమాఖ్య నిర్వహించే బిజినెస్ కాన్ఫరెన్సుకు ముఖ్యమంత్రి హాజరవుతారు. 17వ తేదీ ఉదయం 9.30 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ నుంచి అమరావతి బయలుదేరుతారు.



## స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల్లో అగ్రగామిగా ఏపి

### - సీఎం చంద్రబాబు అభినందనలు

**అమరావతి, జూలై 12(ఎల్లో సింగం):**

స్వచ్ఛతలో రాష్ట్రం విశిష్ట ప్రదర్శనతో 2024-25 సంవత్సరానికి సర్వేక్షణ్ అవార్డులు గెలుచుకోవడం ప్రజలకు గర్వకారణమై ఉంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ విజయానికి మున్సిపల్ శాఖ, కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, పారిశుధ్య కార్మికులు మరియు పౌరుల కలిసిన సమిష్టి కృషిని అభినందించారు. విజయవాడ, గుంటూరు, తిరుపతి నగరాలు 'సూపర్ స్వచ్ఛ లీగ్'లో చేరగా, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపాల్ కార్పొరేషన్ స్పెషల్ మినిస్టీరియల్ అవార్డు, రాజమహేంద్రవరం రాష్ట్రస్థాయి అవార్డులు అందుకోవడం ప్రత్యేక ఘనత. ఈ అవార్డులు 'స్వర్ణాంధ్ర మిషన్' సాధనకు కొత్త ఉత్సాహాన్ని జోడిస్తాయని సీఎం తెలిపారు.

## ఉగ్రవాదుల్లా పేట్రేగిపోతున్నారు



- చట్టం పనిలోకి వస్తే, వైసీపీ నేతలకు వెన్నులో చలి
- ఒక్కసారి ఛాన్స్ అడిగి, ఐదేళ్లు దోచేసిన పార్టీకి ప్రజల తీర్పే సమాధానం
- పేదల బియ్యం దోచిన ఘనుడు పేర్ని నాని: మంత్రి సవిత ఫైర్
- వైసీపీ నేతల బెదిరింపులు, దాడులకు సమాధానం శాంతియుత పోరాటమే
- పార్టీలోనే దళిత నేతను తొక్కించిన జగన్.. ప్రజల నమ్మకానికి తూటా
- వైసీపీ నేతలు రెచ్చగొట్టినా... కూటమి శాంతంగా ముందుకుసాగుతుంది
- రేపే జైలు భయంతో నోటికి వచ్చినదే మాట్లాడుతున్నారు
- స్వార్థ రాజకీయాలకు కార్యకర్తలను పావులుగా వాడుతున్న వైసీపీ
- చట్టం ముందు అందరూ సమానమే... ఎవరు తప్పించుకోలేరు

2

## ఉపాధి కేంద్రీకృత కోర్సులకు ప్రాధాన్యం

- డిగ్రీ కళాశాల పునరుద్ధరణకు కసరత్తు ప్రారంభం
- కోటబొమ్మాళి డిగ్రీ కళాశాలకు జీవం పోసే ప్రయత్నాలు
- విద్యా రంగం.. ఉపాధి అవకాశాల కలయికకు అడుగులు
- ప్రజల వినతులకు ప్రత్యక్ష స్పందన: మంత్రి అచ్చెన్న

3

## ఏడాది పాలన.. అభివృద్ధికి ఆలంబన

### - మంత్రి నారాయణ

- 46,50వ డివిజన్‌లో సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి
- కూటమి ప్రభుత్వంలో ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారంటూ వెల్లడి
- ప్రతి ఇంటికి పార్టీలతీతంగా లబ్ధి
- చంద్రబాబు అపారమైన అనుభవంతో పరిస్థితులు చక్కబడ్డాయి
- జగన్ ప్రభుత్వం అన్నా క్యాంటీన్లు మూసేసి రెండు లక్షల మంది పేదల కడుపు కొట్టింది
- ఆగిపోయిన పనులన్నీ పూర్తి చేస్తాం మంత్రి హామీ
- కటారిపాలెంలోని కమ్యూనిటీ హాల్ ను ఆరు నెలల్లో అందుబాటులోకి తెస్తాం

2


యెల్లో సింగం ప్రింట్ మీడియా మరియు ఎలక్ట్రానిక్ మీడియా

మేము నియామకం చేస్తున్నాము

వీడియో ఎడిటర్ కావలెను

ఆసక్తి కలవారు : మీ resume ను కింద ఉన్న వాట్సాప్ నెంబర్ కి సెండ్ చేయండి




Contact Us 99490 93032 యెల్లో సింగం ప్రింట్ మీడియా

# ఏడాది పాలన.. అభివృద్ధికి ఆలంబన: మంత్రి నారాయణ

- 46,50వ డివిజన్లో సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి
- కూటమి ప్రభుత్వంలో ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారంటూ వెల్లడి
- ప్రతి ఇంటికి పార్టీలతీతంగా లబ్ధి
- చంద్రబాబు అపారమైన అనుభవంతో పరిస్థితులు చక్కబడ్డాయి
- జగన్ ప్రభుత్వం అన్నా క్యాంటీన్లు మూసేసి రెండు లక్షల మంది పేదల కడుపు కొట్టింది
- ఆగిపోయిన పనులన్నీ పూర్తి చేస్తాం మంత్రి హామీ
- కటారిపాలెంలోని కమ్యూనిటీ హాల్ ను ఆరు నెలల్లో అందుబాటులోకి తెస్తాం





**నెల్లూరు, జూలై 12(ఎల్లో సింగం):**
కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అభివృద్ధి, సంక్షేమంతో ప్రజలకు భరోసా కలిగిందని రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం సాయంత్రం 46, 50వ డివిజన్లలో కటారిపాలెంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో నిర్వహించారు ముందుగా డివిజన్‌కు విచ్చేసినటువంటి మంత్రి నారాయణకు స్థానికులు ఘన స్వాగతం పలికారు.. అనంతరం ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడారు కూటమి పాలనలో ప్రశాంతంగా ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని.. ప్రజల ఆనందానికి అవధులు లేవన్నారు.. సుపరిపాలన తొలి అడుగుకు కార్యక్రమానికి ఎక్కడికి వెళ్లినా బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ప్రతి ఇంటికి పార్టీలకు అతీతంగా లబ్ధి చేకురుందని మంత్రి చెప్పారు ఎన్డీఏ అధికారంలోకి వచ్చాక ప్రశాంతంగా ఉన్నామని సంతోషంగా చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలన చాలా బాగుందని ప్రజలు కితాబు ఇచ్చారని తెలిపారు.. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ మాటమీద నిలబడ్డ ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ అని.. ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుతున్నామన్నారు. తల్లికి వందనం చెప్పిన ప్రకారం అమలు చేశామని, అదేవిధంగా మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామన్నారు. ఆగస్టు నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్నామన్నారు అన్నదాత సుఖీభవ కింద రైతులకు 20వేల రూపాయలు అమలు చేయబోతున్నామన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా వృద్ధ, వికలాంగులకు మరియు వితంతు, ఒంటరి, డయాసిస్ పెన్షన్లకు పెన్షన్ ఇస్తున్నామని తెలియజేశారు. సీఎం చంద్రబాబు నాయుడుకి ఉన్నటువంటి అపార అనుభవంతో పరిస్థితులు చక్కబడ్డాయి అన్నారు. జగన్ ప్రభుత్వంలో అన్న క్యాంటీన్లు మూసేసి రెండు లక్షల మంది పేదలు కడుపు కొట్టిందని ఆయన మండిపడ్డారు. అభివృద్ధి ఎక్కడికక్కడ నిలిచిపోయిందని ఆగిపోయిన పనులన్నీ తిరిగి కూటమి ప్రభుత్వం ప్రారంభిస్తుందని తెలిపారు. నెల్లూరు కటారిపాలెంలో పేదల కోసం చేపట్టిన కమ్యూనిటీ హాల్ పనులు ఆపేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరో ఆరు నెలల్లో కమ్యూనిటీ హాల్ ను పూర్తి చేసి అందుబాటులోకి తెస్తానని ఆయన హామీ ఇచ్చారు. నెల్లూరులో 50 కోట్లతో డ్రైన్లు, కాలువల పనులకు ప్రారంభిస్తామన్నారు. హామీలన్నీ 100 శాతం నెరవేస్తామని మంత్రి నారాయణ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ, మాజీ జెడ్పిటీసీ విజేతా రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ మహేంద్రా రెడ్డి, క్లస్టర్ ఇంచార్జిలు కపిర శ్రీనివాస్, సత్యనాగేశ్వరరావు, కో క్లస్టర్ ఖాదర్ బాషా, టీడీపీ మహిళా నాయకురాలు కపిర రేవతి తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదుల్లా పేట్రేగిపోతున్నారు

## - వైసీపీ నాయకులపై మంత్రి సవిత ఆగ్రహం

**పెనుకొండ/సత్యసాయి, జూలై 12(ఎల్లో సింగం) :**



ఉగ్రవాదుల్లా వైసీపీ నాయకులు పెట్రేగిపోతున్నారని, ఆ పార్టీ కార్యకర్తలకు నరకండి, చంపండి అంటూ ప్రజలపైకి ఉసుకొల్పుతున్నారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత మండిపడ్డారు. రేషన్ బియ్యం దోచేసి పేదల కడుపుకొట్టిన ఘనుడు పేర్ని నాని అని ఆగ్రహం వ్యక్తంచేశారు. పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. అయిదేళ్ల పాటు పాలన సాగించిన వైసీపీ నాయకులు అధికారం శాశ్వతం కాదన్న సత్యాన్ని తెలుసుకోకుండా చట్టాలను, నిబంధనలను అతిక్రమించి అక్రమ సంపాదనకు పాల్పడ్డారని ఆరోపించారు. ఆనాటి అక్రమాలు బయటపడుతుండడంతో, వారి వెన్నులో చలిపుడుతోందని అన్నారు. చట్టం తన పని తాను చేసుకుపోతుంటే అక్రమాలకు పాల్పడిన వైసీపీ నాయకులు వణికిపోతున్నారు. జైలుకెళ్లాల్సి వస్తోందనే భయంతో కూటమి ప్రభుత్వంపైనా, అధికారులపైనా, ప్రజలపైనా కక్ష పెంచుకున్నారన్నారు. ఒక్కసారి ఛాన్స్ అంటూ కాళ్లావేళ్లా పడి అధికారంలోకి వచ్చిన తరవాత దోచుకోవడమే పనిగా పెట్టుకున్న వైసీపీని 11 సీట్లకే ప్రజలు పరిమితం చేశారన్నారు. దీంతో ఉగ్రవాదుల్లా పెట్రేగిపోతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రప్పా...రప్పా ...అని ఒకడు నరికేస్తామంటుంటే, చీకట్లో కన్నుకొడితే పని అయ్యిపోవాలి..అని మరొకడు అంటున్నాడని అన్నారు. చివరికి జగన్ కూడా రప్పా.... రప్పా...అని నరికితే తప్పు ఏముంది...? అని అంటున్నాడన్నారు. దళితుడైన సొంత పార్టీ కార్యకర్తను కారు కింద వేసి తొక్కించాడన్నారు. పేదల కడుపుకొట్టి రేషన్ బియ్యం దోచేసిన వైసీపీ నాయకుడు పేర్ని నాని కూడా నోరు పారేసుకుంటున్నాడని మంత్రి సవిత మండిపడ్డారు. పౌరసరఫరాల సంస్థకు అద్దెకు ఇచ్చిన గోదాములో నిల్వ ఉంచిన 4 వేల రేషన్ బియ్యం బస్తాలను పేర్ని నాని మాయం చేశాడని, ఇదే విషయమై కోర్టులో కూడా కేసు నడుస్తోందని తెలిపారు. మరో వైసీపీ నాయకుడు మహిళా ఎమ్మెల్యేను దూర్భాషలాడాడన్నారు. ఇలా పార్టీలోని నాయకులంతా తమ స్వార్థ రాజకీయాల కోసం వైసీపీ కార్యకర్తలను పావులా వాడుకుంటున్నారన్నారు. ఇటువంటి వ్యక్తుల మాటలు నమ్మితే నష్టపోయేది వైసీపీ కార్యకర్తలే హితవు పలికారు. వైసీపీ నాయకులు ఎంత రెచ్చగొట్టినా కూటమి నాయకులు, కార్యకర్తలు రెచ్చిపోబోమని, సంయమనంతో ఉంటామని, రాష్ట్రాభివృద్ధే తమ లక్ష్యమని వెల్లడించారు. ప్రజలు కూడా వారి మాటలను పట్టించుకునే పరిస్థితుల్లో లేరని మంత్రి సవిత స్పష్టంచేశారు.

# పిఎసి కమిటీ ఏర్పాటు చేసి డబ్బులు దండుకుంటున్నారు



- పీఏసీ కమిటీ అంటే ప్రసన్న, అనిల్, చలపతి
- వేమిరెడ్డి దంపతులను విమర్శించే స్థాయి వీళ్ళకు లేదు
- సీఎం రిలీఫ్ ఫండ్ లోను డబ్బులు దండుకున్న చరిత్ర ప్రసన్నది
- యల్లాయపలెం ఎంపీటీసీ జి.రాజేంద్ర కుమార్ విమర్శలు

**కోవూరు, జూలై 12(ఎల్లో సింగం):**
నెల్లూరులో వైసిపి నాయకులు కొత్త రకం డ్రామా మొదలుపెట్టారని, పిఎసి కమిటీ ఒకటి ఏర్పాటు చేసి డబ్బులు దండుకుంటూ లేని సమస్యలను సృష్టిస్తున్నారని, పీఏసీ అంటే ప్రసన్న, అనిల్, చలపతి అని వివరించారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై వారే అనుచిత వ్యాఖ్యలు చేసి తిరిగి సింపతి డ్రామాలు ఆడుతున్నారని కోవూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ టిడిపి అధ్యక్షులు జి.రాజా విమర్శించారు. కొడవలూరులో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఎమ్మెల్యే ప్రశాంతమ్మపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ప్రసన్నకుమార్ రెడ్డి.. సింపతీ డ్రామాలు ఆడుతూ వచ్చే పోయే వారిని డబ్బులు అడుగుతున్నారన్నారు. నెల్లూరు జిల్లాలో అనిల్ కుమార్ యాదవ్ ఒక బెట్టింగ్ రాజా అని దుయ్యబడ్డారు. వేమిరెడ్డి దంపతులను విమర్శించే స్థాయి అనిల్‌కు లేదని, వారిని విమర్శిస్తే పుట్టగతులు ఉండవని వ్యాఖ్యానించారు. గతంలో వేమిరెడ్డి దంపతుల దగ్గర డబ్బులు తీసుకున్నది వాస్తవమా కాదా అని ప్రశ్నించారు. వీరి చలపతి స్థాయి జిల్లాలో అందరికీ తెలుసు అని, బ్రోకరిజంలో, దోపిడీలో చలపతిని మించిన వారు లేరన్నారు. గతంలో పోలంరెడ్డి దినేష్ రెడ్డిని అనరాని మాటలు అన్న విషయాన్ని మర్చిపోవద్దన్నారు. కొడవలూరు మండలంలో ఇలాంటి దరిద్రుడు ఇంకొకడు లేరన్నారు. మీరు చేసిన తప్పులతో త్వరలోనే జైలుకు వెలతారన్నారు. ప్రసన్నను పరామర్శించేందుకు జగన్ వస్తున్నాడని, ఒక మహిళా ఎమ్మెల్యేను అత్యంత నీచంగా మాట్లాడిన ప్రసన్నను పరామర్శించడానికి వస్తున్న జగన్కు సిగ్గు శరం ఉండాలన్నారు. ప్రసన్న మాట్లాడిన మాటలు అనిల్ కుమార్ యాదవ్, వీరి చలపతి..వాళ్ళ ఇంట్లో మహిళలకు చూపించాలని కోరారు. మరోసారి వేమిరెడ్డి దంపతులపై విమర్శలు చేస్తే తరిమికొట్టే రోజులు వస్తాయన్నారు.


## విలేకరులు కావలెను..

"ఎల్లో సింగం" తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాలకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్, అన్ని నియోజకవర్గాలకు ఆర్.సి ఇంచార్జ్ లు మరియు అన్ని మండలాలకు యంగ్ అండ్ డైనమిక్ రిపోర్టర్లు కావలెను..

చంద్రబాబు.. ఈ పేరు వింటేనే మనకు గుర్తొచ్చేది ఓ విజన్. ఓ నాయకుడిగా దూరదృష్టితో ఎప్పుడూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేలా నిరంతరం పరితపిస్తూ శ్రమిస్తుంటారు. ఆయనో విజనరీ లీడర్. అనుక్షణం కష్టపడే తత్వం ఆయన సొంతం. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. జాతీయ రాజకీయాల్లోనూ ఆయనకంటూ ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఇది కాదనలేని సత్యం. ఏడు పదుల వయస్సులోనూ అలుపెరుగని రాజకీయ నాయకుడు ఆయన. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం ఆయన నడుస్తున్న బాట అందరికీ మేలుకొలుపు. చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోనీ కొత్తగా కొలువుతీరిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, ప్రజలకు అందిస్తున్న పథకాలు ఎప్పటికప్పుడు "ఎల్లో సింగం" దినపత్రిక మీకు అందించబడుతుంది.. రాష్ట్ర ప్రభుత్వానికి మా వంతు బాధ్యతగా రాష్ట్ర మంత్రి మండలి తీసుకునే నిర్ణయాలు, ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసి ఆ పథకాలపై వారికి అవగాహన కల్పించి ప్రభుత్వంపై మంచి ఉద్దేశం కలిగించే విధంగా "ఎల్లో సింగం" ముందుకు వెళుతుంది. చంద్రబాబు నాయుడు గారి ఆశయాలు, ఆలోచనలు అనుగుణంగా మన రాష్ట్ర అభివృద్ధి కోసం "ఎల్లో సింగం" తో కలిసి ముందుకు వెళ్లాలనుకునే ఆసక్తి ఉన్న యువతీ, యువకులు మా దినపత్రికలో జాయిన్ అవ్వగలరు...

నిజాలను నిర్భయంగా వెలికితీసి, ప్రజలకు ప్రభుత్వానికి వారధిలాగా పనిచేసి, జర్నలిజం విలువలను కాపాడుతూ, తెలుగు ప్రజల లోగిళ్లలో, తెలుగు ప్రజల కోసం జర్నలిస్టుల గుండె చప్పుడుగా అమరావతి కేంద్రంగా దిగ్విజయంగా ప్రచురితమవుతున్న "ఎల్లో సింగం" దినపత్రికకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు, ఆర్.సి. ఇన్చార్జ్ లు మరియు అన్ని మండలా లకు యంగ్ అండ్ డైనమిక్ రిపోర్టర్లు కావలెను.

**మీరు పంపవలసినవి:**

1. బయోడేటా 2. ఆధార్ కార్డ్ 3. పాస్పోర్ట్ ఫోటో
4. గతంలో మీరు పని చేసినచో ఐడి కార్డ్

మీ వివరాలను ఈ క్రింది వాట్సప్ కు పంపగలరు: 99490 93032
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 99490 93032
మీ వివరాలను ఈ క్రింది మెయిల్ కు పంపగలరు..
Email Id: yellowsingamcbn@gmail.com
Website : https://www.yellowsingam.com

# కూటమి పాలనలో అభివృద్ధి వర్షం

## - హామీలకు హస్తాక్షరం: మంత్రి అచ్చెన్నాయుడు

- అనుభవమే అస్త్రం.. సంక్షేమం సత్యం: అచ్చెన్నాయుడు తీవి
- సుపరిపాలన మొదలైంది.. సంక్షేమంతో గ్రామాభివృద్ధి
- కూటమి కష్టాల్లో కాదు.. హామీల్లో నిలిచే పాలన: అచ్చెన్న
- ప్రజల హక్కులకే కూటమి పాలన.. ఫలితాలే సాక్ష్యం!
- వైసీపీ మోసాలపై మండిపడ్డ అచ్చెన్న.. అభివృద్ధికి శంకుస్థాపనల హరివిల్లు
- గ్రామంలో కోటి 91 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవం

**సంతబొమ్మాళి, జూలై 12(ఎల్లో సింగం):**

సంతబొమ్మాళి మండలం దండుగోపాలపురంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శనివారం అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా రూ.12 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన అంతర్గత రహదారులను ప్రారంభించగా, రూ.125 లక్షలతో ఆంజనేయ స్వామి దేవాలయం నుంచి వడ్డీ తాండ్ర బి.టి రోడ్డుకు, రూ.54.60 లక్షలతో పొందాల తుంబయ్య ఇంటి నుంచి స్మశాన వాటిక వరకు నిర్మించనున్న సిమెంట్ రహదారులకు శంకుస్థాపన చేశారు.



ఈ సందర్భంగా "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలకు కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. ముఖ్యంగా అన్నా క్యాంటీన్లు, తల్లికి వందనం, పెరిగిన పింఛన్లు, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాలను గుర్తు చేశారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు పెట్టుబడి సాయం, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం అమలులోకి రానున్నదని వెల్లడించారు.

గ్రామంలో రూ.2.85 కోట్ల నిధులతో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. వడ్డీ తాండ్ర నుంచి రావివలస రహదారి నిర్మాణానికి రూ.84 కోట్ల ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. అలాగే కొత్త పేట నుంచి పాలేసమ్మ గుడి వరకు విశాలమైన రహదారి త్వరలో ప్రారంభించనున్నారు.

విద్యారంగ అభివృద్ధిలో భాగంగా 16,700 టీచర్ల ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేశామని, ఫలితాల తర్వాత నియామకాలు చేపడతామని చెప్పారు. నియోజకవర్గంలో రూ.600 కోట్లతో జలజీవన్ మిషన్ పథకం అమలవుతోందని, ప్రతి ఇంటికీ శుద్ధజలాలను అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. తల్లికి వందనం పథకం కింద ఇప్పటికే రూ.8,800 కోట్లు తల్లుల ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు.

ఏటా రూ.4,000 కోట్ల ఆర్థిక భారం వచ్చినా, ఉచిత గ్యాస్ సిలిండర్ వంటి హామీలను నిజం చేస్తూ, అనుభవం కలిగిన నాయకత్వంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి స్పష్టం చేశారు. రైతులకు ఖరీఫ్ సీజన్‌కు ముందే సాగునీరు విడుదల చేయడం ద్వారా వ్యవసాయాన్ని పటిష్టం చేస్తామని తెలిపారు. ప్రజలకు సమాంతర అభివృద్ధి, సంక్షేమం అందించడమే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టంగా తెలిపారు.

# అర్హులందరికీ ఇల్లు

## - నిమ్మాడ రెవెన్యూ అధికారులతో సమీక్షలో మంత్రి అచ్చెన్నాయుడు

**నిమ్మాడ, జూలై 13(ఎల్లో సింగం):**

ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ క్రమంలో, అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు శనివారం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.

సమీక్షలో నందిగాం, పలాస, టెక్కలి మండలాల రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. లే అవుట్‌లలో ఇళ్ల నిర్మాణ ప్రగతిపై మంత్రి అధికారులను ప్రశ్నించారు. నందిగాం మండలంలో మొత్తం 1453 గృహాలు మంజూరు అయినప్పటికీ, ఇప్పటివరకు కేవలం 236 మంది లబ్ధిదారులే ఇళ్లు నిర్మించారని, మిగిలిన 1021 స్థలాలు ఖాళీగా ఉన్నాయని



అధికారులు వెల్లడించారు.

ఈ నేపథ్యంలో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ప్రజల ఇళ్ల కలను సాకారం చేయడానికే కట్టుబడి ఉందని తెలిపారు. "అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు మంజూరు చేయాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం పనిచేస్తోంది" అని స్పష్టం చేశారు. అర్హుల జాబితాను సమగ్ర ప్రణాళికతో సిద్ధం చేయాలని, టెక్కలి, పలాస రెవెన్యూ డివిజనల్ అధికారులను ఆయన ఆదేశించారు.

ఇళ్ల స్థలాల లే అవుట్‌లను తానే స్వయంగా పరిశీలిస్తానని, అధికారులూ కూడా అదే విధంగా పరిశీలించాలని సూచించారు. త్వరలో ఇళ్ల పట్టాల పంపిణీకి అవకాశం కల్పించాలన్న దిశగా నిర్దిష్ట ప్రణాళికతో ముందుకెళ్లాలని మంత్రి చెప్పారు.

ఈ సమీక్షా సమావేశంలో ఆర్డీవోలు కృష్ణమూర్తి, వెంకటేష్, సంబంధిత తహసీల్దార్లు, ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధి కేంద్రీకృత కోర్సులకు ప్రాధాన్యం

- డిగ్రీ కళాశాల పునరుద్ధరణకు కసరత్తు ప్రారంభం
- కోటబొమ్మాళి డిగ్రీ కళాశాలకు జీవం పోసే ప్రయత్నాలు
- విద్యా రంగం.. ఉపాధి అవకాశాల కలయికకు అడుగులు
- ప్రజల వినతులకు ప్రత్యక్ష స్పందన: మంత్రి అచ్చెన్న

**టెక్కలి, జూలై 12(ఎల్లో సింగం)::**

ఉపాధి అవకాశాల పెరుగుదల కోసం విద్యా రంగాన్ని మరింత ప్రభావవంతంగా మలచాలనే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు అన్నారు. శనివారం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో శ్రీకాకుళం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. టి. గోవిందమ్మ, కె. సూర్యప్రసాద్ రావులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కోటబొమ్మాళి మండల కేంద్రంలో గతంలో మంజూరైన డిగ్రీ కళాశాల పునరుద్ధరణపై ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ఉపాధికి అనుకూలంగా ఉన్న కోర్సులను విశ్వవిద్యాలయ ప్రమాణాలకు అనుగుణంగా ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి పంపించాలని సూచించారు. కళాశాలకు అవసరమైన భవన సముదాయం, స్థల విస్తీర్ణం వంటి అంశాలను ప్రతిపాదనల్లో పొందుపరచాలని కమిటీ సభ్యులకు ఆదేశించారు. త్వరలో తరగతులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**ప్రజల వినతులపై స్పందన:**

అంతేకాక, నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో ప్రజల నుంచి వచ్చిన వినతులను మంత్రి స్వయంగా స్వీకరించారు. పింఛన్ తొలగింపు, బిల్లుల మంజూరు ఆలస్యం వంటి అంశాలపై ప్రజలు ఫిర్యాదు చేయగా, సంబంధిత అధికారులతో మంత్రి ఫోన్‌లో మాట్లాడి తక్షణమే పరిష్కార చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ప్రముఖులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### సుపరిపాలనలో తొలి అడుగు..

# కైకలూరులో ఇంటింటికీ సంక్షేమం సందేశం

**కైకలూరు, జూలై 12(ఎల్లో సింగం):**

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న "సుపరిపాలనలో తొలి అడుగు 4.1 కార్యక్రమం" కైకలూరు నియోజకవర్గం 119, 126వ బూత్‌ల పరిధిలో శుభంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ప్రజల మద్దతుతో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలను ఇంటింటికి వివరించడమే లక్ష్యంగా తీసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజా హామీల



కమిటీ ఛైర్మన్, కైకలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఒక సంవత్సరం కాలంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఇంటింటికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ పైడిమర్రి మాల్యాద్రి, తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ, మాజీ సర్పంచ్ తెంటు నాగేశ్వరరావు, అద్దెపల్లి బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు. ప్రజల నుండి మంచి స్పందన లభించిందని నిర్వాహకులు తెలిపారు.

# అనంత వెంకట్రామిరెడ్డికి వయసు మీద పడి కళ్లు సరిగా కనిపిస్తున్నట్లు లేదు

- అందుకే నగరాభివృద్ధి ఆయనకు కనిపించడం లేదు ఎమ్మెల్యే దగ్గుపాటి
- 21వ డివిజన్ మున్నా నగర్ లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం
- రీకాల్ అంటూ ప్రజల్లోకి వెళ్తే తరిమి తరిమి కొడతారు
- 11 సీట్లు ఇచ్చిన వైసీపీ నాయకులకు బుద్ధి రాలేదు... ఎమ్మెల్యే దగ్గుపాటి



**అనంతపురం, జూలై 12(ఎల్లో సింగం):**

అనంతపురం నగరంలోని 21వ డివిజన్ మున్నా నగర్‌లో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి వయసు మీద పడటంతో ఆయనకు అభివృద్ధి కనిపించడం లేదని విమర్శించారు. నగరంలో జరుగుతున్న అభివృద్ధిని గమనించకపోవడాన్ని ఆయన హాస్యాస్పదంగా అభివర్ణించారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ఎమ్మెల్యే తన పాలనలో చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు వివరించగా, ప్రజల నుంచి భారీ స్పందన లభించింది. నగరంలో ఇప్పటికే 118 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఎమ్మెల్యే తెలిపారు. అయితే ఈ అభివృద్ధిని విస్మరించడం వల్లే వెంకట్రామిరెడ్డి విమర్శలు చేస్తున్నారని అన్నారు.

అనంత వెంకట్రామిరెడ్డి గతంలో "డంపింగ్ యార్డ్ తరలించకపోతే పోటీ చేయను" అని చెప్పినప్పటికీ, చివరికి ఎన్నికల్లో దారుణంగా పరాజయం పొందారని గుర్తు చేశారు. రుద్రంపేట మార్గంలో 100కి పైగా ప్రమాదాలు జరిగినా, వైసీపీ పాలనలో పట్టించుకోలేదని మండిపడ్డారు. రాంనగర్ 80 ఫీట్ రోడ్డుకు మట్టికూడా వేయలేదని, తానే వచ్చి అన్ని పనులు పూర్తి చేశానని తెలిపారు.

గత టీడీపీ ప్రభుత్వంలో మంజూరైన రూ. 350 కోట్లు జాతీయ రహదారి విస్తరణ పనులకు గల నిధులను జగన్ ప్రభుత్వం తన ఖాతాలో వేసుకున్నట్లు చెప్పుకోవడం సరికాదన్నారు. అదే సమయంలో రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి జరిగినా, టీడీపీ నాయకులు దానిని ప్రచారం చేయడం లేదన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా నీటి ప్రవాహం 3,600 క్యూసెక్కులకు పెంచిన విషయాన్ని కూడా ప్రజలకు వివరించారు.

అయితే, గత వైసీపీ ప్రభుత్వంలో కనీసం ఒక పరిశ్రమైనా తీసుకురాలేదని, ఒక ఉద్యోగమైనా కల్పించలేదని విమర్శలు గుప్పించారు. టీడీపీ ప్రభుత్వం ఒక్క ఏడాదిలోనే 9.50 లక్షల కోట్ల పెట్టుబడులు, 8.5 లక్షల ఉద్యోగాలు తీసుకొచ్చిందని వివరించారు. ఇప్పుడే ప్రజల్లోకి "రికాల్ చంద్రబాబు" అంటూ వస్తే, ప్రజలు స్వయంగా తరిమేస్తారని హెచ్చరించారు.

తొలి ఏడాదిలోనే వైసీపీ 11 సీట్లకు పరిమితమవడం వాస్తవం అయినా, వారిలో ఇంకా మార్పు రాకపోవడం బాధాకరమని అన్నారు. ప్రజలే వారిని తగిన బుద్ధి చెబుతారని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో తెలుగుయువత, టీడీపీ రాష్ట్ర, జిల్లా నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమం ప్రజల్లో నూతన ఉత్సాహం నింపిందని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి.

# లోకేష్ పేరు ఎత్తే అర్హత బియ్యం దొంగకు లేదు : కనపర్తి

**అవనిగడ్డ . జులై 12::ఎల్లో సింగం న్యూస్**

మంత్రి నారా లోకేష్ పేరు ఎత్తే కనీస అర్హత చిడతల అప్పారావుగా పేరు గాంచిన బియ్యం దొంగ పేర్ని నానీకి లేదని టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు ధ్వజమెత్తారు. దొంగ బియ్యం కేసులో తన భార్యను అడ్డు పెట్టుకొని జైలుకి వెళ్లకుండా తప్పించుకొని తిరుగుతూ ఇతరులపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. అవనిగడ్డ పార్టీ కార్యాలయంలో కనపర్తి విలేఖరులతో మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలు వైకాపాకు ప్రతిపక్ష హెూదా కూడా దక్కకుండా రప్పా , రప్పా అంటూ నరికేసినా వారికి ఇంకా సిగ్గు రాలేదని అన్నారు. ఇలాంటి భాష మాట్లాడి నందుకే జగన్ ముఠాను ప్రజలు అసహ్యించుకున్న వారిలో మార్పు రాక పోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాన్ని అన్ని విధాలా నష్ట పరిచి, పెట్టుబడులు, పరిశ్రమలు రాకుండా శాంతి భద్రతల సమస్యలు సృష్టించాలని వైకాపా నేతలు కుట్ర పన్నారని అన్నారు. ఎంత రెచ్చగొట్టినా పోలీసులు తమను అరెస్టు చేసి కేసులు పెట్టటం లేదన్న మనో వేధన వైకాపా అగ్ర నేతల్లో కనబడుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అన్ని విధాల కూటమి ప్రభుత్వానికి సహకరించటమే కాక తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, నిరుద్యోగులకు మెగా డీఎస్సీ ప్రకటన ఇవ్వటం, భారీగా పరిశ్రమలు రావడం, ప్రభుత్వ వసతి గృహాలు, పాఠశాలల్లో విద్యార్థులకు సన్నబియ్యంతో అన్నం పెట్టడం లాంటి పథకాలతో జగన్ కు లండన్ మందులు పనిచేయక నిద్రలేని రాత్రులను గడుపుతున్నాడని అన్నారు. జగన్ అధికారంలోకి రాగానే చంద్రబాబు, లోకేష్ లను బయటకు రాకుండా వారిపై దాడులు చేయించటం, వారి కుటుంభ సభ్యులపై వ్యక్తిత్వ హననానికి పాల్పడటం లాంటి నీచమైన పనులకు పాల్పడబట్టే వారికి ఈ గతి పట్టిందని అన్నారు. నాని, అంబటి రాంబాబు లాంటి



పిట్టల దొరల మాటలకు తెలుగుదేశం కార్యకర్తలెవరూ భయపడరని, మంత్రి నారా లోకేష్ పేరెత్తితే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని కనపర్తి హెచ్చరించారు. సమావేశంలో మార్కెట్ యార్డు చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి కర్రా సుధాకర్ మండల పార్టీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు, జనార్ధనరావు, మెండు లక్ష్మణరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## గొట్టిపాటి రవికుమార్‌ను కలిసిశుభాకాంక్షలు తెలిపిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

### తిరుపతి జిల్లా పర్యటనకు విచ్చేసిన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



**తిరుపతి(చంద్రగిరి)జులై 12/ ఎల్లో సింగం**

తిరువతిలోని ఓ ప్రైవేట్ హెూటల్ లో విద్యుత్ శాఖ మంత్రిగా గొట్టిపాటి రవికుమార్ మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే పులివర్తి నాని చంద్రగిరి నియోజక వర్గంలో పలు సబ్ స్టేషన్ లు అభివృద్ధిపై మంత్రి వినతి పత్రం సమర్పించిన ఎమ్మెల్యే పులివర్తినాని రామచంద్రా పురంమండలానికి సంబ ంధించిన కొన్ని సబ్ స్టేషన్ లను పుత్తూరు డివిజన్ నుండి చంద్రగిరి డివిజన్ కు మార్చాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ కోరిన ఎమ్మెల్యే పులివర్తి నాని ఎమ్మెల్యే విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

## ఫస్ట్ ఏడీజీ ఏపిపీగా చంద్రశేఖర్

**చిత్తూరు లీగల్ జూలై 12/ఎల్లో సింగం**



చిత్తూరు జిల్లా కోర్టుల సముదాయ భవనంలో ఉన్న మొదటి అదనపు జిల్లా కోర్టు ఏపీ పిఏ గా ముదిపట్ల పల్లి చంద్రశేఖర్ నాయుడునీ నియమిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది ఈయన గతంలో జిపి గవర్నమెంట్ ప్లీడర్ గా పనిచేశారు ఈయనకు అభినందనలు తెలిపిన వారు ధనంజనేయులు హరి శ్రీకాంత్ శీను సాయి మధు అనిల్ పలువురు శుభాకాంక్షలు తెలిపారు

# సమయపాలన లేని వృత్తి జర్నలిజం

**-ఆరోగ్యం కాపాడుకోవడం ద్వారా సమాజ సేవ**

**-ఎమ్మెల్యే బొండా ఉమా**

**-జర్నలిస్టుల కుటుంబాల నుంచి భారీ స్పందన**



**విజయవాడ,జూలై 12/ఎల్లో సింగం**

సమయపాలన లేని వృత్తి జర్నలిజం అని, నిద్రాహారాలు మానేసి ప్రజాసేవలో నిమగ్నమైన జర్నలిస్టులు ఆరోగ్యాన్నీ కాపాడుకోవడంలో జాగ్రత్తలు తీసుకోవడం లేదని సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇనిస్టిట్యూట్, విజయవాడ ప్రెస్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ప్రెస్ క్లబ్లో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బోండా ఉమ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాదులో ఎన్నో హాస్పిటల్స్ ఉన్నప్పటికీ బసవతారకం ఇండో అమెరికన్ హాస్పిటల్ కి ఒక ప్రత్యేకత ఉందన్నారు. కోట్లాది రూపాయల విలువైన పరికరాలు ఉన్న ఈ హాస్పటల్లో ఆదాయ ఆర్జన లో కాకుండా సామాజిక సేవలో ప్రముఖ పాత్ర పోషిస్తుందని ప్రశంసించారు. గతంలో క్యాన్సర్ మహమ్మారి కారణంగా ఎన్నో మరణాలు సంభవించేవన్నారు ఎమ్మెల్యే తెలిపారు. ప్రస్తుతం క్యాన్సర్ కి ఎన్నో రకాల టెస్టులు, ఔషధాలు వచ్చాయని తెలిపారు. శరీరంలో వచ్చే లక్షణాలను బట్టి ఏ అవయవంలో అసాధారణ రీతిలోలో లక్షణం కనిపిస్తుందో దానిని నిర్ధారించడం జరుగుతుందన్నారు. మిగతా హాస్పిటల్ కన్నా బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ సేవా తత్పరత చాటుకుంటుందన్నారు. సీఆర్డీఏ ఆధ్వర్యంలో శిబిరం నిర్వహించగా ఇప్పుడు ప్రెస్ క్లబ్లో క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు జరగడం సంతోషకరమన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ కింద 140 రకాల వ్యాధులకు వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు సెంట్రల్ నియోజకవర్గంలో ప్రెస్ క్లబ్ ఉన్న దృష్ట్యా దాని అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు. బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పటల్ కన్సల్టెంట్ డాక్టర్ శ్రవణ కుమారి మాట్లాడుతూ లైఫ్ స్టైల్ కు అనుగుణముగా రోజు రోజుకి క్యాన్సర్ వ్యాధి పెరిగిపోతుందన్నారు. ప్రతి ఒక్కరిలోనూ క్యాన్సర్ నిర్ధారణ అవగాహన కలిగి ఉండాలని కోరారు. ప్రాథమికంగానే రోగ నిర్ధారణ జరిగితే క్యాన్సర్ ను నియంత్రించవచ్చని ఆమె తెలిపారు. పాఠశాలలో, కాలేజీలో విద్యాపరంగా క్యాన్సర్ వ్యాధి గురించి అవగాహన కల్పించేలా పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలన్నారు. ఈ శిబిరంలో మమోగ్రాఫ్, గర్భాశయ స్కానింగ్ , పాప్స్మియర్, అల్ట్రా సౌండ్ స్కానింగ్, ఊపిరితిత్తుల ఎక్స్ రే పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కంచల జయరాజ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐజేయు జాతీయ కార్యదర్శి డి.సోమసుందర్, యూనియన్ సీనియర్ నాయకులు, ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎస్.కె బాబు, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపకులు చందు జనార్దన్, ఏపీయూడబ్ల్యూజే విజయవాడ యూనిట్ అధ్యక్షుడు చావా రవి, కార్యదర్శి దారం వెంకటేశ్వరరావు, సామ్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ రమణారెడ్డి, ప్రెస్ క్లబ్ కార్యదర్శి దాసరి నాగరాజు, బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ప్రతినిధులు డాక్టర్ రవికుమార్, డాక్టర్ సులోచన రాణి, డాక్టర్ సిమ్రాన్, మీడియా మేనేజర్ పార్థసారథి, కృష్ణప్రసాద్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. శిబిరంలో విశేషంగా జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొని వివిధ పరీక్షలు చేయించుకున్నారు.

# వర్కర్స్ సమస్యలను పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తాం షేక్ ఖలీఫా తుల్లా బాషా

**ఒంగోలు,జూలై 12/ఎల్లో సింగం**

ఆల్ ఇండియా పోర్ట్ ట్రాస్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఏపీ ఛైర్మన్ షేక్ ఖలీఫా తుల్లా బాషా ను కలిసిన బాపట్లజిల్లా రేపల్లె పట్టణనికి చెందిన బీజేపీ నాయకుడు పిన్ని సాంబాశివరావు తన బృందం ఈ రోజు ఒంగోలు లో ఆల్ ఇండియా పోర్ట్ ట్రాస్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఏపీ ఛైర్మన్ షేక్ ఖలీఫా తుల్లా బాషా ని మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నాయకుడు పిన్ని సాంబా శివరావు. ఈ సందర్బంగా పోర్ట్ లలో పనిచేస్తున్న బీసీ వర్గాలకు చెందిన వర్కర్స్ సమస్యలను ఛైర్మన్ షేక్ ఖలీఫా తుల్లా బాషా దృష్టికీ తీసుకోని వెళ్లగా తప్ప కుండా వర్కర్స్ సమస్యలను పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం లో %చీణాూ% కూటమి లోని కేంద్ర ప్రభుత్వం అందించే కార్మికులకోసం అందించే పథకాలను కార్మికులకు అందుతున్నాయా లేదా గమనిస్తూ సంక్షేమ పథకాలు కార్మికుల కు అందేవిధంగా మనమందరం కృషి చేయాలని షేక్ ఖలీఫా తుల్లా బాషా కోరారు. బీజేపీ పార్టీ



బలోపేతానికి కృషి చేసి అన్ని వర్గాలను బీజేపీ లోకి వచ్చేటట్టు ప్రయత్నం

# ప్రజల గడపకే ప్రభుత్వం

## మాట నిలబెట్టిన చంద్రబాబు పాలనపై ఆనందం వ్యక్తం చేసిన వృద్ధులు

**కొత్తవలస/శృంగవరపుకోట, జూలై 12 (ఎల్లో సింగం):** సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా శనివారం కొత్తవలస మండలం గనిశెట్టిపాలెం గ్రామం ప్రజల ఉత్సాహంతో నిండిపోయింది. అడుగడుగునా అభిమాన హారతులు, ప్రతి గడపలోనూ ఆప్యాయత, అనురాగంతో ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారికి ఘన స్వాగతం లభించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట నిలబెట్టుకుని అమలు చేస్తున్న సూపర్-6 హామీల నేపథ్యంలో ప్రజలు ఎంతో సంతోషంగా స్పందించారు. ఎమ్మెల్యే లలిత కుమారి గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ, గత ఏడాది పాలనలో చేపట్టిన అభివృద్ధి పనులు, అమల్కైన సంక్షేమ పథకాలను కరపత్రాల ద్వారా వివరించారు. చదువుకునే పిల్లల తల్లులకు 'తల్లికి వందనం' పథకం కింద లబ్ధి అందిందని, ఇది ముఖ్యమంత్రికి ఉన్న మాటపై నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహిళలు, వృద్ధులు, దివ్యాంగులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పెన్షన్లు సమయానికి అందుతున్నాయని, తల్లికి వందనం పథకం ద్వారా అనేక మందికి లబ్ధి కలిగిందని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాలన పట్ల, ఎమ్మెల్యే లలిత కుమారి పనితీరు పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గొరపల్లి రాము, ప్రధాన కార్యదర్శి కనకాల శివ, ఉపాధ్యక్షులు యల్లపు సూరిబాబు, మాజీ జెడ్పిటీసీ కోళ్ల శ్రీను, లెంక శ్రీను, మాజీ సర్పంచ్ విరోతు శివాజీ, బంగారు రమేష్, నక్కరాజు చినరాము, యూనిట్ ఇంచార్జ్ గొంప దుర్గా ఉమేష్, జామి కొండలరావు తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్య స్వామి ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

### చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

**- ఆలయ అధికారులు సంబంధిత అధికారులు దాతలు ముఖ్య నాయకులతో దేవాలయ మండపంలో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే**

**- ఐదు రోజులు పాటు జరిగే ఈ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిద్దాం ఎమ్మెల్యే**

**- బ్రహ్మోత్సవాలు విజయవంతం కావడానికి మీ అందరి సహకారం ముఖ్యం, ఎమ్మెల్యే**

**- ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి**

**- ఏ అధికారి ఏ రకంగా చర్యలు చేపట్టాలో దిశ నిర్దేశం చేసిన ఎమ్మెల్యే**



**చంద్రగిరి జూలై 12/ఎల్లో సింగం**

ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత సొంత మండలంలో వెలసిన శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించినున్న ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరిపించాలని అంతేకాకుండా ఇది దైవకార్యం కావడంతో పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు సహకరించాలని ఎమ్మెల్యే తెలిపారు. ఆడికృతిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో మాట్లాడి పలు సూచనలు సలహాలు స్వీకరించిన ఎమ్మెల్యే గారు. వచ్చే భక్తులకు తాగునీరు అన్నప్రసాదం సౌకర్యం కల్పించాలి ఆలయం పరిసరాల చుట్టూ శానిటేషన్ చేయించాలి, ప్రత్యేకంగా వైద్య శిబిరం ఏర్పాటు చేయాలి పోలీసు యంత్రాంగం ఆలయంవద్ద ఎలాంటిఅవాంఛనీయమైనసంఘటనలు చోటుచేసుకుపోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే తెలిపారు. పార్టీలకు అతీతంగా ఆడుకృతిక ఉత్సవాలను విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ సభ్యులకు, మండల స్థాయి అధికారులకు తెలిపిన ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో అధికారులు, ఇతర శాఖలకు చెందిన అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు

## మోదుమూడిలో సుపరిపాలన ముందడుగు కార్యక్రమం









**అవనిగడ్డ జులై 2ఎల్లో సింగం న్యూస్**

మండల పరిధిలోని మోదుమూడిలో టీడీపీ మండల అధ్యక్షుడు యాసం చిట్టిబాబు ఆధ్వర్యంలో సుపరిపాలన ముందడుగు కార్యక్రమం జరిగింది. శనివారం సాయంత్రం మొదుమూడి గ్రామంలో జోరు వర్షంలోనూ లెక్కచేయకుండా టీడీపీ నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగారు. మోదుమూడి గ్రామ ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాధ ప్రసాద్, నాయకులు బచ్చు వెంకటనాథ్, గుడివాక శివరావు, విశ్వనాధుని మురళి, అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, రామదాసు, బచ్చు హనుమాన్, బచ్చు శ్రీనివాసరావు, గుగ్గిలం శ్యామ్ కుమార్, దాసినేని శ్రీనివాసరావు, గరికిపాటి శ్రీనివాసరావు, బచ్చు సుబ్రహ్మణ్యం, యలవర్తి చిన్న, మేరుగ సోమిరెడ్డి, బచ్చు రమణ , బచ్చు మల్లికార్జునరావు, బచ్చు మొదుమూడి గ్రామంలో జోరు వర్షంలోనూ లెక్కచేయకుండా టీడీపీ నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగారు. మోదుమూడి గ్రామ ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాధ ప్రసాద్, నాయకులు బచ్చు వెంకటనాథ్, గుడివాక శివరావు, విశ్వనాధుని మురళి, అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, రామదాసు, బచ్చు హనుమాన్, బచ్చు శ్రీనివాసరావు, గుగ్గిలం శ్యామ్ కుమార్, దాసినేని శ్రీనివాసరావు, గరికిపాటి శ్రీనివాసరావు, బచ్చు సుబ్రహ్మణ్యం, యలవర్తి చిన్న, మేరుగ సోమిరెడ్డి, బచ్చు రమణ , బచ్చు మల్లికార్జునరావు, బచ్చుగోపాలకృష్ణ, ఆదూరి నాగపోతురాజు, వల్లవదాసు మారుతి ప్రసాద్, అవనిగడ్డ ప్రకాశం, తుంగల రామాంజనేయులు, లింగం బాబురావు, పసుపులేటి కృష్ణ లాల్, దేగల రాఘవ, ఆది విజయ్, సిద్ధబట్టుని హరిబాబు, గోళ్ళ సుబ్బారావు తదితరులు కూటమి నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడునీ మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే చిన్నం బాబు







**దేవిపట్నం జులై 12(ఎల్లో సింగం ప్రతినిధి):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజవర్గ మాజీ శాసనసభ్యులు చిన్నం బాబు రమేష్ గౌరవ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారి నీ మర్యాదపూర్వకంగా తమ నివాసంలో కలిశారు. మాజీ శాసనసభ్యులు చిన్నబాబు రమేష్ మాట్లాడుతూ ప్రస్తుత స్పీకర్ అయ్యన్నపాత్రుడు తమ తండ్రిగారు చిన్నం జోగారావు గారు ఎమ్మెల్యేగా చేసేటప్పుడు అలాగే తాను ఎమ్మెల్యేగా చేసేటప్పుడు సుపరిచితమని తమతో మంచి బాంధవ్యం ఉందని ఆయన తెలిపారు... నర్సీపట్నం స్పీకర్ గారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశామని కుటుంబ పరంగా పలు విషయాలు చర్చించుకోవడం జరిగిందని బాబు రమేష్ తెలియజేశారు. అలాగే తమకు ఎటువంటి అవసరం వచ్చిన వెంటనే తమను కలవాలని భరోసా ఇచ్చినట్లు ఆయన తెలియజేశారు..

## చల్లపల్లిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన చల్లపల్లి ఎస్సై సుబ్రహ్మణ్యం



**చల్లపల్లి. జులై 12::ఎల్లో సింగం న్యూస్**

చల్లపల్లి ఎస్సై సుబ్రహ్మణ్యం ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం చల్లపల్లిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు వివిధ షాపులను తనిఖీలు నిర్వహించి ఆయా షాపులలో మత్తు పదార్థాలు అమ్మకాలు చేపడుతున్నది లేనిది పరిశీలించారు అంతేకాకుండా ఎవరైనా షాపులలో మత్తు పదార్థాలు అమ్మకాలు చేపట్టిన యెడల వారిపై కఠిన చర్య తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు

## చిక్కమంగళూరు -తిరుపతి రైలుకు కుప్పంలోఘనంగా పూజలు





**కుప్పం: జూలై 12/(ఎల్లో సింగం)**

పూజలుచిక్క మంగళూరు నుండి కుప్పం మీదుగా తిరుపతికి వెళ్ళు నూతనంగా ప్రవేశ పెట్టిన చిక్కమంగళూరు- తిరుపతి ఎక్స్ప్రెస్ నిన్న రాత్రి 10 గంటలకు కుప్పంలో ఆగిన నేపథ్యంలో కూటమి ప్రభుత్వం నేతలు మరియు సాయి మాతా సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతన రైలుకు ఘనంగా పూజలు రైలు పైలెట్ మరియు లోకో పైలట్లను ఘనంగా సన్మానించారు. ఈ రైలు ప్రతి గురువారం తిరుపతిలో రాత్రి 9 గంటలకు బయలుదేరి కుప్పంకు శుక్రవారం తెల్లవారి జామున1.10 నిమిషాలకు చేరుకొని , ఉదయం 3.05 నిమిషాలకు బెంగళూరు చేరుకొని ఉదయం 10:30 గంటలకు చిక్కమంగళూరు కు చేరును. అదేవిధంగా చిక్కమంగళూరులో అదే రోజు అనగా శుక్రవారం సాయంకాలం 5.30 నిమిషాలకు బయలుదేరి శనివారం వేకువ జామున 12:30 గం కు చేరుకొని కుప్పంకు 1.55 నిమిషాలకు చేరుకొని తిరుపతికి ఉదయం 7. 40 నిమిషాలకు చేరుతుంది. ఈ రైలు వారాంతరపు మరియు శాశ్వత చిక్కమంగళూరులో అదే రోజు అనగా శుక్రవారం సాయంకాలం 5.30 నిమిషాలకు బయలుదేరి శనివారం వేకువ జామున 12:30 గం కు చేరుకొని కుప్పంకు 1.55 నిమిషాలకు చేరుకొని తిరుపతికి ఉదయం 7. 40 నిమిషాలకు చేరుతుంది. ఈ రైలు వారాంతరపు మరియు శాశ్వత ప్రాతిపదికన నడుస్తుంది. ఈ రైలు వల్ల కుప్పం ప్రాంత ప్రజలకు కర్ణాటక ప్రాంతంలోని చిక్క మంగళూరు సమీప ప్రాంతాలైన ధర్మస్థల మరియు ఇతర పుణ్యక్షేత్రాలను సందర్శించుటకు వెసులుబాటు ఉంటుంది. అదేవిధంగా తిరుపతికి ఉదయం 7 గంటలకు చేరుకొని సౌలభ్యం ఉంది. అదేవిధంగా ఈ రైలు కుప్పం ఆగుటకు కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ కి, రాష్ట్ర రైల్వే మంత్రి సోమన్న కి, చిత్తూరు ఎంపీ ప్రసాద్ రావు కి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ శ్రీకాంత్ గారికి, ఆర్టీసీ వైస్ చైర్మన్ పి ఎస్ మునిరత్నం గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ శ్రీకాంత్ గారికి, ఆర్టీసీ వైస్ చైర్మన్ పి ఎస్ మునిరత్నం గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమినేతలు ప్రతాప్, సత్యేంద్ర శేఖర్, డా.వెంకటేష్ తులసి నాథ్, నరేష్ , జాకీర్, శ్యామసుందర్, చాంద్, మంజు, చంద్ర, నాగరాజ్, మంజునాథ, మురళి గుప్త, మరియు సాయి మాత సేవ ట్రస్ట్ వ్యవస్థాపకులు జగదీష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# గోరక్షే శ్రీరామరక్ష

**- గో ఆధారిత పంచగవ్యపై శిక్షణ**

**- నవంబరులో మూడు రోజులు జాతీయ స్థాయి సదస్సు**

**- కంచి మఠం విద్యాపీఠం నిరంజన్ వర్మ గురూజీ వెల్లడి**





**తిరుపతి, జూలై 12/ఎల్లో సింగం**

సమస్త మానవాళి మంచి ఆరోగ్యానికి గో ఆధారిత పంచగవ్య ఔషధాలే ప్రధానమని, ఇందుకు గోరక్షే శ్రీరామరక్ష అని కంచి మఠం విద్యాపీఠం పంచగవ్య ఆచార్యులు నిరంజన్ వర్మ గురూజీ పేర్కొన్నారు. శనివారం సాయం సంధ్య వేళ శ్రీవారి పాదాల చెంత నెలకొన్న అలిపిరి గోశాల వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు గో పాదయాత్ర నిర్వహించిన బాలకృష్ణ గురు స్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవంబర్ నెల 14 నుంచి 16 వరకు మూడు రోజులపాటు జాతీయస్థాయిలో సదస్సు నిర్వహించి 2000 మంది పైగా దేశం నలుమూలల నుంచి హాజరయ్యే గో బంధువులకు పంచగవ్య ఔషధాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పవిత్ర పుణ్యక్షేత్రం తిరుపతినగరంలో నిర్వహించ తలచడం అభినంద నీయమని అభయ హస్త గోవింద సేవా మండలి సభ్యులు చంద్రమౌళి, జగన్నాథం, రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండ్రాజు సుకుమార్ రాజు, ఆర్ఎస్ఎస్ పద్మనాభరెడ్డి, కనుమూరి గీతాంజలి, ఝాన్సీ లక్ష్మీబాయి, ప్రసన్న లక్ష్మి, శ్రీపతి తదితరులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి స్థానికులుగా తమ వంతు సహాయ సహకారాలు సంపూర్ణంగా అందిస్తామని వారు తెలిపారు. మానవ మనుగడకు పంచేంద్రియాలు ఎలా ఉపయోగపడతాయో గోవు నుంచి లభించే పంచగవ్యాలు మంచి ఆరోగ్యానికిఉపయుక్తమవుతా యన్నారు. ఈ సమావేశంలో శ్రీ వినాయక సాగర్ వాకర్ అసోసియేషన్ అధ్యక్షులు సాంబశివారెడ్డి ఉపాధ్యక్షులు సుకుమార్ సహాయ కార్యదర్శి సాయి కృష్ణంరాజు, శివ ప్రసాద్ రాజు, శ్రీపతి, కనుమూరి గీతాంజలి, ప్రసన్న, లక్ష్మి, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే మురళీమోహన్, టిడిపి మండలాధ్యక్షులు

**- కొత్తగా ఎన్నికైన మండలాధ్యక్షులకు శుభాకాంక్షలు తెలియజేసిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు**

**- పార్టీ బలోపేతానికి చిత్తశుద్ధితో పనిచేయాలని నూతన సారథులకు సూచించిన ఎంపీ**

**- పూతలపట్టు నియోజకవర్గ అభివృద్ధికి ఎంపీ నిధులను మంజూరు చేయాలని ప్రసాదరావుకు విజ్ఞప్తి చేసిన పూతలపట్టు ఎమ్మెల్యే**



**చిత్తూరు జూలై 12/ఎల్లో సింగం**

చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావును శనివారం చిత్తూరు ఎంపీకార్యాలయంలో పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్ కొత్తగా ఎన్నికైన మండలాధ్యక్షులు టీడీపీ నేతలతో కలిసి మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన సారథులను చిత్తూరు ఎంపీకి పరిచయం చేశారు. చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ బంగారు పాళెం మండలాధ్యక్షుడు ధరణి, తవణంపల్లి మండలాధ్యక్షులు వెంకటేష్ చౌదరి,ఐరాలమండలాధ్యక్షులు హరి బాబు నాయుడులకు శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగు దేశం పార్టీ బలోపేతానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని ఆయన సూచించారు. సమన్వయంతో పనిచేసి, పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని కోరారు.

అనంతరం కొత్త మండలాధ్యక్షులు ఎంపీ ఎమ్మెల్యేలను దుశ్శాలువా గజమాలతో సత్కరించారు పూతలపట్టు నియోజకవర్గ అభివృద్ధికి ఎంపీ నిధులను మంజూరు చేయాలని ప్రసాదరావుకు విజ్ఞప్తి చేసిన పూతలపట్టు ఎమ్మెల్యేపూతలపట్టు నియోజకవర్గ అభివృద్ధికి ఎంపీ నిధులను మంజూరు చేయాలని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావుకు విజ్ఞప్తి చేశారు పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్. కొత్తగా ఎన్నికైన మండలాధ్యక్షులు, టీడీపీ నేతలతో కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఇందుకు చిత్తూరు పార్లమెంటు సభ్యులు సానుకూలంగా స్పందించారు. పూతలపట్టు అభ్యున్నతికి తన సహాయ సహకారాలు అందించేందుకు వెనకాడబోనని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు వారికి భరోసానిచ్చారు. చిత్తూరు ఎంపీని కలిసిన వారిలో పోల్ మేనేజ్మెంట్ కో-ఆర్డినేటర్ గిరిధర్ బాబు, టిడిపి సీనియర్ నాయకులు ఉప్పలపాటి బాబు రావు,సురేంద్ర నాయుడు,దేవాజీ,దాము,అర్జున,జ్ఞానుచౌదరి,ధరణి,మాధవరావు,కృష్ణమూర్తి తదితరులు ఉన్నారు.

## మెరుగైన వైద్యం కోసం ఎన్డీఏ కార్యాలయంలో ఎల్.ఓ.సీ అందజేత



**విజయవాడ, జూలై 12/ఎల్లో సింగం**

ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో మంజూరైన (లెటర్ ఆఫ్ క్రెడిట్) ఎల్.ఓ.సి ను శనివారం భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, కూటమి నేతలతో కలిసి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. 43 వ డివిజన్ ఏకలవ్య నగర్ కు కు చెందిన బీ కుమారి (47) గర్భాశయ సమస్యతో బాధపడుతూ ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుంది. తనకి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలపడంతో ఎన్డీఏ కార్యాలయంలో వైద్యం సాయం కోసం దరఖాస్తు చేయగా రూ 4లక్షల ఎల్. ఓ.సీ పత్రాన్ని బాధితురాలి తనయుడు ప్రదీప్ కు ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కూటమి నేతలతో కలిసి అందించారు. త్వరితగతిన ఎల్.ఓ.సీ మంజూరు చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరికి బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు సయ్యద్ రఫీ, కొనికి కొండయ్య , బొల్లేపల్లి కోటేశ్వరరావు, బెవర మురళి, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం 11డివిజన్ లో సుపరిపాలన తోలి అడుగు కార్యక్రమం

## ఎమ్మెల్యే గొండుశంకర్



శ్రీకాకుళం జూలై 12(ఎల్లో సింగం)

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నప్పటికీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు అన్నీ నెరవేర్చే ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు దక్కుతుందని శ్రీకాకుళం శాసన సభ్యులు గొండు శంకర్అన్నారు. శనివారం శ్రీకాకుళం నగరంలో 11 డివిజను రైతు బజార్ ప్రాంతమలోసుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నార ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గం ప్రజలు వారి సమస్యలను నేరుగా తమ దృష్టికి తెస్తే సమస్య పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని అన్నారు శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 50 కోట్ల రూపాయలు అంచనా వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుపుతున్నామని అన్నారు ఎన్ డి ఎ కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఇంటింటికీ వెళ్ళి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు వివరిస్తున్నామని అన్నారు.. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న తల్లికి వందనంఉచిత గ్యాస్.. పింఛన్లు.. ఉచిత బస్సు సౌకర్యం... రేషన్ కార్డులు... అన్నదాత సుఖీభవ పథకం మొదలగు ఎన్నో విప్లవాత్మక కార్యక్రమాలు అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి మాత్రమే సాధ్యమని అన్నారు శ్రీకాకుళ పట్టణంలోని గార వీధి ప్రజలు తండోప తండాలుగా తరలి వచ్చి వచ్చి సమస్యలను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులను. సంప్రదించి సమస్యలు పరిష్కరిస్తామనిఅన్నారు..కూటమి ప్రభుత్వములో ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తున్నామని, ఎవరికి ఏ సమస్య వచ్చినా నిరభ్యంతరంగా వారి సమస్యలను తెలపవచ్చని ఆయన తెలిపారు. సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడంతో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు ఎం. వెంకటేష్.. సీర వెంకటరమణ..11 డివిజన్ ఇంచార్జి జోగా నూకరాజు యాదవ్. పి. ఈశ్వరరావుమౌళి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నా వెనుక్క తగ్గడం లేదు

**- ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలు అమలయ్యేలా తొలి అడుగు పడింది**

**- సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్**

**-పార్టీ నాయకులంతా దీనిని బాధ్యతగా తీసుకోవాలని సూచన**





ధర్మవరం

రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నా.. సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెనక్కు తగ్గడం లేదని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. తాడిమర్రి మండలం శివంపల్లి గ్రామంలో జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్థానిక టీడీపీ నాయకులు, గ్రామస్థులు శ్రీరామ్ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఇంటింటికీ వెళ్తూ ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. ఇంట్లో ఎంత మంది ఉన్నారు.. ఎవరెవరికి ఏ ఏ పథకాలు అందుతున్నాయన్నది వివరించారు. చాలా చోట్ల సంక్షేమ పథకాలపై హర్షం వ్యక్తమైంది. కొంత మంది పథకాలు రాలేదని చెప్పగా.. అందుకు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. వీటిని వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో సమస్యలు కూడా శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము చేసింది చెప్పుకోవడంతో పాటు ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి ఇది మంచి అవకాశం అన్నారు. ప్రస్తుతం ప్రజలు చెబుతున్న సమస్యలకు కూడా పరిష్కారం చూపిస్తామన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఆర్థిక విధ్వంసం జరిగిందన్నారు. కనీసం రాష్ట్రానికి అప్పులు పుట్టే పరిస్థితి కూడా లేకుండా చేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వచ్చాక.. ఈ పరిస్థితుల్ని చక్కదిద్దుతున్నారన్నారు. ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా.. ఇటు సంక్షేమ పథకాలు అమలు చేయడంలోనూ, అటు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడంలో ఎక్కడా రాజీ పడటం లేదన్నారు. తొలి ఏడాదే రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించారని.. ఇంకా నాలుగేళ్లలో చేయాల్సింది చాలా ఉందన్నారు. ఇందుకు ప్రజల సహకారం కావాలని శ్రీరామ్ అన్నారు. మరోవైపు తాడిమర్రి మండలంలోని నాయకులతో శ్రీరామ్ సమావేశం నిర్వహించారు. సుపరిపాలన కార్యక్రమం గ్రామాల్లో ఏ విధంగా సాగుతోందని ఆరా తీశారు. బూత్ ఇన్ ఛార్జిలు డోర్ టూ డోర్ వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమం విషయంలో నిర్లక్ష్యంగా ఉంటే పార్టీ ఉపేక్షించదన్నారు. కచ్చితంగా ఎవరి బాధ్యత వారు పార్టీలో నెరవేర్చాల్సిందేనని.. ఇది ప్రజల వద్దకు వెళ్లేందుకు మంచి అవకాశం అని శ్రీరామ్ నాయకులతో అన్నారు...

# అన్నక్యాంటీన్లలో ప్రతి రోజు నిర్దేశిత సమయంలో అహారం అందించాలి



గుంటూరు,

అన్నక్యాంటీన్లలో ప్రతి రోజు నిర్దేశిత సమయంలో అహారం అందించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అక్షయ పాత్ర సిబ్బందిని ఆదేశించారు. శనివారం మిర్చి యార్డ్ దగ్గరలోని అన్న క్యాంటీన్ ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగరంలోని 7 అన్న క్యాంటీన్లలో ప్రభుత్వ నిర్దేశిత సమయానికి అనుగుణంగా ఆహారం అందించాలని, వారి సంఖ్యకు అనుగుణంగా ఇండెంట్ ఉండేలా చూడాలని అక్షయ పాత్ర సిబ్బందికి తెలిపారు. క్యాంటీన్లలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు నోడల్ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. క్యాంటీన్లలో శుభ్రమైన త్రాగునీటిని అందుబాటులో ఉంచాలన్నారు. క్యాంటీన్లలో ఆహార పదార్థాల నాణ్యత, సూచనలను క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా తెలియచేయవచ్చని, క్యూఆర్ కోడ్ పై క్యాంటీన్ కి వచ్చే వారికి తెలియచేయాలన్నారు.

# ఏపిలో ఉచిత బస్సు ప్రయాణం




విజయవాడ డెస్క్ (ఎల్లో సింగం)

ఆగస్టు15నుంచిప్రభుత్వంమహిళలకు ఉచితబస్సు ప్రయాణాన్ని అమలుచేయనున్న విషయం తెలిసిందే.అయితే ఈ పథకాన్ని అమలుచేస్తే ఎంతమందికి లబ్ధి చేకూరుతుందన్న విషయంపై ఏపిఎస్ఆర్టీసీ అధికారులు కసరత్తు చేస్తున్నారు. ప్రస్తుతంఆర్టీసీలో 11,449 బస్సులున్నాయి.ఈ బస్సుల్లో రోజుకు16.11 లక్షలమంది మహిళలు ప్రయాణిస్తున్నారు. ఉచిత బస్సు అమలు చేస్తేప్రయాణికుల సంఖ్య 26.95 లక్షలకుపెరుగుతుందని అంచనా. దీని వల్లనెలకు రూ. 242 కోట్ల మేర భారంపడనుంది.

# అక్రమానికి గురైన దళితుల స్మశానం పై స్పందించి నా తాసిల్దార్





రామకుప్పం: జూలై 12/(ఎలో సింగం)

రామకుప్ప మండలం 89 పెద్దూరు గ్రామపంచాయతీ లో ఈరోజు మాదిగల స్మశాన వాటికను రామకుప్పం మండల తాసిల్దార్ గారు వారి రెవెన్యూ సిబ్బంది తో 89 పెద్దూరు గ్రామం నందు విచారణ చేసి స్మశాన వాటిక సర్వే నంబరు 430/3 భూమిని 0.04 సెండ్లను నాగరాజు లక్ష్మయ్య అని అతనుఆక్రమించుకుని ఉన్నారు స్మశాన వాటికను మండల తాసిల్దార్ గారు ఆధ్వర్యంలో సదరు స్మశాన వాటికను సర్వే చేయించి అక్రమనకు గురి అయిన స్మశాన భూమిని ఆక్రమించుకున్న నాగరాజు నుండి ఎస్సీ స్మశానానికి అప్పగించడం జరిగింది ఎమ్మార్పీఎస్ నాయకులు పి .వెంకటేష్ మాదిగ కుప్పం కో ఇంచార్జ్ , మాజీ కుప్పం నియోజకవర్గ ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర మాదిగ, పలని మాదిగ యూత్ మండల అధ్యక్షుడు మాట్లాడుతూ ఈరోజు జరిగిన స్మశాన వాటిక సర్వే జరిపి స్మశాన హద్దులు గుర్తించారు అదేవిధంగా ఎస్సీ స్మశాన వాటికకు స్థలం సరిపోదని మండల తాసిల్దార్ కి తెలియజేయగా ఆయన సానుకూలంగా స్పందించి మరొక స్థలం కేటాయిస్తామని చెప్పడం జరిగింది. మరియు టిడిపి పంచాయతీ ప్రెసిడెంట్ లోకేష్ గ్రామ పెద్దలు మనీ, రాజబాబు, తులసి రామ్, సురేష్ ,మురళి ,నరసింహులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# రాజమహేంద్రవరం నగరానికి రాష్ట్ర స్థాయి మంత్రివర్గ పురస్కారం

## కలెక్టర్ పి ప్రశాంతి



రాజమహేంద్రవరం,

తూర్పు గోదావరి జిల్లాకు చెందిన రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కేటగిరీలో ఎంపికై రాష్ట్రస్థాయిలో గౌరవప్రదమైన మంత్రివర్గ పుర స్కారాన్ని అంద ుకోనున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి శనివారం ఒక ప్రకటనలో తెలియచేసారు. జూలై 17న న్యూ ఢిల్లీలో జరగనున్న అవార్డు ప్రదాన కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని అందజేయనున్నారు. అవార్డును స్వీకరించేందుకు కేవలం ముగ్గురు ప్రతినిధులకు మాత్రమే వేదికపైకి అనుమతి కల్పించబడుతుందనీ, ప్రతినిధి బృందానికి మున్సిపల్ పరిపాలన శాఖ ప్రధాన కార్యదర్శి గారు నాయకత్వం వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ మరియు ఇంచార్జి కమిషనర్, రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ శ్రీమతి పి. ప్రశాంతి స్వయంగా హాజరై పురస్కారాన్ని స్వీకరించనున్నారు.

# ఏడాది పాలన అభివృద్ధికి ఆలంబన: మంత్రి నారాయణ

**- 46,50వ డివిజన్లో సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి**

**- కూటమి ప్రభుత్వంలో ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారంటూ వెల్లడి**

**- ప్రతి ఇంటికి పార్టీలతీతంగా లబ్ధి**

**-చంద్రబాబు అపారమైన అనుభవంతో పరిస్థితులు చక్కబడ్డాయి**

**- జగన్ ప్రభుత్వం అన్నా క్యాంటీన్లు మూసేసి రెండు లక్షల మంది పేదల కడుపు కొట్టింది**

**-ఆగిపోయిన పనులన్నీ పూర్తి చేస్తాం మంత్రి హామీ**

**- కటారిపాలెంలోని కమ్యూనిటీ హాల్ ను ఆరు నెలల్లో అందుబాటులోకి తెస్తాం**






కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అభివృద్ధి, సంక్షేమంతో ప్రజలకు భరోసా కలిగిందని రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు.. ఈ సందర్భంగా మంగళవారం సాయంత్రం 46, 50వ డివిజన్లలో కటారిపాలెంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో నిర్వహించారు ముందుగా డివిజన్ కు విచ్చేసినటువంటి మంత్రి నారాయణ కు స్థానికులు ఘన స్వాగతం పలికారు.. అనంతరం ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడారు కూటమి పాలనలో ప్రశాంతంగా ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని.. ప్రజల ఆనందానికి అవధులు లేవన్నారు.. సుపరిపాలన తొలి అడుగుకు కార్యక్రమానికి ఎక్కడికి వెళ్లినా బ్రహ్మరథం పడుతున్నారన్నారు.. ప్రతి ఇంటికి పార్టీలకు అతీతంగా లబ్ధి చేకురుందని మంత్రి చెప్పారు ఎన్డీఏ అధికారంలోకి వచ్చాక ప్రశాంతంగా ఉన్నామని సంతోషంగా చెప్పారు.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలన చాలా బాగుందని ప్రజలు కితాబు ఇచ్చారని తెలిపారు.. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ మాటమీద నిలబడ్డ ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ అని.. ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుతున్నామన్నారు.. తల్లికి వందనం చెప్పిన ప్రకారం అమలు చేశామని ..అదేవిధంగా మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామన్నారు.. ఆగస్టు నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్నామన్నారు అన్నదాత సుఖీభవ కింద రైతులకు 20వేల రూపాయలు అమలు చేయబోతున్నామన్నారు.. దేశంలో ఎక్కడ లేని విధంగా వృద్ధ, వికలాంగులకు మరియు వితంతు ,ఒంటరి ,డయాసిస్ పెన్షన్లకు పెన్షన్ ఇస్తున్నామని తెలియజేశారు.. సీఎం చంద్రబాబు నాయుడుకి ఉన్నటువంటి అపార అనుభవంతో పరిస్థితులు చక్కబడ్డాయి అన్నారు.. జగన్ ప్రభుత్వంలో అన్న క్యాంటీన్లు మూసేసి రెండు లక్షల మంది పేదలు కడుపు కొట్టిందని ఆయన మండిపడ్డారు.. అభివృద్ధి ఎక్కడికక్కడ నిలిచిపోయిందని ఆగిపోయిన పనులన్నీ తిరిగి కూటమి ప్రభుత్వం ప్రారంభిస్తుందని తెలిపారు.. నెల్లూరు కటారిపాలెంలో పేదల కోసం చేపట్టిన కమ్యూనిటీ హాల్ పనులు ఆపేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు.. మరో ఆరు నెలల్లో కమ్యూనిటీ హాల్ ను పూర్తి చేసి అందుబాటులోకి తెస్తానని ఆయన హామీ ఇచ్చారు.. నెల్లూరులో 50 కోట్లతో డ్రైన్లు, కాలువల పనులకు ప్రారంభిస్తామన్నారు.. హామీలన్నీ 100 శాతం నెరవేస్తామని మంత్రి నారాయణ ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి ,మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ ,మాజీ జెడ్పీటీసీ విజేతా రెడ్డి ,డివిజన్ ప్రెసిడెంట్ మహేంద్రా రెడ్డి ,క్లస్టర్ ఇంచార్జిలు కపిర శ్రీనివాస్ ,సత్యనాగేశ్వర రావు ,కో క్లస్టర్ ఖాదర్ బాషా ,టీడీపీ మహిళా నాయకురాలు కపిర రేవతి తదితరులు పాల్గొన్నారు .

## ఆక్రమణలను పూర్తిగా తొలగించాలి



**గుంటూరు,:జూలై 12(ఎల్లో సింగం**

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధి పనుల్లో భాగంగా డ్రైన్ల నిర్మాణాలు జరుగుతున్న ప్రాంతాల్లో పట్టణ ప్రణాళిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఆక్రమణలను పూర్తిగా తొలగించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం కమిషనర్ చుట్ట గుంట జంక్షన్ నుండి పీకలవాగు వరకు జరుగుతున్న డ్రైన్ నిర్మాణ పనులను, చౌడవరం, జూనం చుండూరు తదితర ప్రాంతాల్లో అభివృద్ధి, పారిశుధ్య పనులను పరిశీలించి సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్రధానంగా రోడ్లు, డ్రైన్లు నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతాల్లో ఆక్రమణల వలన పనుల్లో జాప్యం జరుగుతుందని, పట్టణ ప్రణాళిక అధికారులు ఆయా ప్రాంతాల్లో ఆక్రమణల తొలగింపుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. చుట్టగుంట జంక్షన్ నుండి పీకల వాగు వరకు చేపడుతున్నమేజర్ డ్రైన్ చాలా కీలకమని, మాస్టర్ ప్లాన్ మేరకు ఆక్రమణలు పూర్తిగా తొలగించి పనులు చేపట్టాలని ఆదేశించారు. జూనం చుండూరు, చౌడవరంల్లో పర్యటించి, జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి, పనులను వేగవంతం చేయాలన్నారు. చుండూరులో స్థానిక హిందూ శ్మశానవాటికలో ప్రహరీ, వాచ్ మెన్ రూమ్, దహనవాటిక నిర్మాణానికి అంచనాలు సిద్దం చేసినందున వాటిని తదుపరి ఆమోదానికి పంపాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శివారు ప్రాంతాల్లో పారిశుధ్య సమస్యల పై ఫిర్యాదులు అందుతున్నాయని, ఆయా ప్రాంతాలలో పారిశుధ్య పనులకు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు.పర్యటనలో డిఈఈలు వెంకటరమణ, సతీష్, ఏసిపి వెంకటేశ్వర్లు, ఎస్ఎస్ రాజేష్, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# సమాజమే దేవాలయం....ప్రజలే దేవుళ్లు

**- ప్రజలకు సేవలందించడానికే ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి**

**- ప్రజల సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు....**

**- రోళ్ల మండల అధికారులకు ఎమ్మెల్యే హెచ్చరిక ...**

**- రోళ్ల మండల కేంద్రంలో సుపరిపాలన-తొలిఅడుగు నిర్వహించిన ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు**







**మడకశిర :జూలై 12(ఎల్లో సింగం**

సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో ప్రజలకు సేవలందించాలని, ప్రజాసేవకే ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని మడకశిర నియోజకవర్గం, రోళ్ల మండల అధికారులకు స్థానిక శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు గారు ఆదేశించారు. తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సుపరిపాలన-తొలిఅడుగు కార్యక్రమాన్ని రోళ్ల మండల కేంద్రంలో ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు గారు స్థానిక నాయకులతో కలిసి శనివారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. వారి సమస్యలను పరిష్కరించడానికి సంబంధిత అధికారులకు అప్పటికప్పుడే ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమం జరుగుతున్న సమయంలో అలసత్వం, నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులను ఎమ్మెల్యే తీవ్రంగా హెచ్చరించారు. ప్రజాసమస్యల పరిష్కారం విషయంలో ఏమాత్రం అలసత్వం, నిర్లక్ష్యం వహించినా చర్యలు తప్పవని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం గత ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను రోళ్ల ప్రజలకు తెలియజేశారు. ఇంటింటికీ తిరిగి, ప్రజలకు కరపత్రాలు పంచుతూ, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటూ ఎమ్మెల్యే పర్యటించారు. గత సంవత్సర కాలంలో మడకశిర నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను కూడా ప్రజలకు సవివరంగా వివరించారు. రానున్న కాలంలో చేయబోయే అభివృద్ధి కార్యక్రమాలను కూడా ప్రజలకు వివరించారు. తమ సమస్యలపై ఎమ్మెల్యే స్పందించే తీరుపై నియోజకవర్గ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఏ సమస్య ఉన్నా ఎమ్మెల్యే ఇట్టే పరిష్కరిస్తున్నారంటూ మాట్లాడుకుంటున్నారు. సుపరిపాలన-తొలిఅడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి గారు, రోళ్ల మండల కన్వీనర్, సింగిల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, క్లస్టర్, బూత్ ఇన్చార్జులు, రోళ్ల మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్

**విజయవాడ, జూలై 12(ఎల్లో సింగం**

ముఖ్యమంత్రి చంద్రబాబు ఏడాది కాలంలో అభివృద్ధి, సంక్షేమంతో కూడిన సుపరిపాలన అందించారని టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతికుమార్ పేర్కొన్నారు. శనివారం 13వ డివిజన్ లో కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్ తో కలిసి ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను అందజేసి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని వివరించారు. ఉచిత గ్యాస్ సిలిండర్లు, పింఛన్, తల్లికి వందనం పథకాలు అందాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గద్దె క్రాంతి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వ అభివృద్ధిని చూసి వైసీపీ నేతలకు నిద్రపట్టక ఏదో రకంగా బురదజల్లే కార్యక్రమాలు దేపడుతున్నారని విమర్శించారు. ఇచ్చిన మాట ప్రకారం మెగా డీఎస్సీ నిర్వహించి 16 వేలకు పైగా టీచర్ పోస్టులు భర్తీ చేస్తున్నా మన్నారు. అదేవిధంగా అన్న క్యాంటీన్లు తిరిగి ప్రారంభించి పేదల కడుపు నింపుతు న్నామని, ఉచిత ఇసుక అంద జేశామని ఇంటిలో ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకం అమలు చేశామన్నారు. పలువురికి ఆర్థిక సహాయాలు అందించిన గద్దె క్రాంతి 13వ డివిజన్ కు చెందిన బడ్డీకొట్టు వ్యాపారి కేసిబోయిన సుబ్బారావు బడ్డీకొట్టులో దొంగలు పడి కొంత సొమ్ము, వస్తువులు దోచుకోగా అతనికి గద్దె క్రాంతి కుమార్ సొంత నిధులతో 10,000 ఆర్థిక సాయం అందించారు. అలాగే అరంగి ఉమామహేశ్వరరావును కొందరు ఏటీఎం వద్ద మోసం చేసి అతని అకౌంట్ నుంచి పదివేలు కాజేయగా అతనికి కూడా 10000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. దివ్యాంగురాలైన కిలాని పద్మావతికి పెన్షన్ రాకపోవడంతో ఆమెకు 5000 ఆర్థిక సాయం అందించారు. కట్టెల పోయితో ఇబ్బంది పడుతున్న గుండు శాంతికి 6200 పెట్టి గ్యాస్ కనెక్షన్ ఇప్పించి వాటిని అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్



మమ్మినేని ప్రసాద్ మాట్లాడుతూ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ఎవరికీ ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించి తన వ్యక్తిగత నిధుల నుంచి ఆర్థిక సహాయం అందించి ఆయా కుటుంబాలను ఆదుకుంటున్నారని ఇటువంటి శాసనసభ్యులు తూర్పు నియోజకవర్గానికి ఉండటం తూర్పు నియోజకవర్గం ప్రజలు అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో నూతి శ్రీనివాసరావు, శొంఠి నాగేశ్వరరావు, మాదిరెడ్డి రవికిరణ్, కొర్రపాటి శ్రీను, శ్రీమన్నారాయణ, రామారావు, హారిక, సాయి లక్ష్మి, జ్యోతి, కల్పన, దుర్గారావు, నాగూరు, యనమద్ధి శ్రీను తదితరులు పాల్గొన్నారు

# మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం హామీలను అమలు చేస్తున్నాం

**- సంక్షేమాలతో పాటు రాష్ట్రానికి అభివృద్ధి పరిశ్రమలు అవసరం.**

**- పరిశ్రమల కోసం చంద్రబాబు ఎనలేని కృషి చేస్తున్నారు.**

**- ప్రపంచపటంలోనే ఆంధ్ర రాష్ట్రాన్ని ది బెస్ట్ రాష్ట్రంగా నిలుపుతారు.**

**- జగన్ రెడ్డి వల్ల వెళ్లిపోయిన పరిశ్రమలు చంద్రబాబుపై నమ్మకంతో తిరిగి వస్తున్నాయి.**

**- షేక్. అబ్దుల్ అజీజ్, ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు.**

**నెల్లూరు జూలై 12(ఎల్లో సింగం**

నెల్లూరు నగరంలోని జెండా వీధిలో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేసి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన ఘనమైన విషయాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, ప్రజా ప్రతినిధులు ప్రజల వద్దకు వెళ్లి భరోసా కల్పించడమే సుపరిపాలనలో తొలి అడుగు యొక్క లక్ష్యమని అన్నారు. మా పాలనలో ఇది తొలి అడుగు మాత్రమేనని ఇంకా చేయాల్సినవి ఉన్నాయని అన్నారు. పేదలకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్లను జగన్మోహన్ రెడ్డి రద్దు చేశారని అన్నం పెట్టే లక్ష్యం లేని వారు రాజు ఎలా కాగలరని ప్రశ్నించారు అని కూటమి ప్రభుత్వం రాగానే అన్నా క్యాంటీన్లను ప్రారంభించామన్నారు. తెలుగుదేశం పార్టీ తల్లికి వందనం ఇవ్వలేదని విమర్శించారని ఇచ్చిన మాట ప్రకారం ఇంట్లో ఎంతమంది ఉంటే ఎంతమందికి తల్లికి వందనం ఇస్తున్నామని అన్నారు. విద్యను అందరికీ పంచి పెట్టాలని మన బిడ్డల భవిష్యత్తు రాష్ట్ర భవిష్యత్తు అని అందుకే ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందిని చదివిస్తున్నామని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లను పెంచి ఇచ్చామని జగన్మోహన్రెడ్డిలా విడతల వారీగా ఇవ్వలేదని అన్నారు. దీపం పథకం కింద ఇప్పటికే ఒక సిలిండర్ అందజేశామని రానున్న రోజుల్లో మిగిలిన రెండు సిలిండర్లను ఫలానా రోజు అకౌంట్ లో డబ్బులు వేస్తున్నామని చెప్పి వేస్తామని అన్నారు. మెగా డీఎస్సీ అమలు కాకుండా ఎన్నో కేసులు వేశారని, మెగాడిఎస్సి కి లీగల్ క్లియరెన్స్ తీసుకొని వచ్చామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ఆగస్టు 15 నుంచి అమలు కాబోతుందని అన్నారు. కేవలం సంక్షేమాలతో రాష్ట్ర భవిష్యత్తు బాగు పడిపోదని, ఇవి కేవలం మౌలిక సదుపాయాల కోసమేనని అన్నారు. రాష్ట్ర భవిష్యత్తు బాగుపడాలంటే అభివృద్ధి జరగాలని పరిశ్రమలు రావాలని వీటి కోసం చంద్రబాబు నాయుడు ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం యొక్క నిర్వాకం వల్ల ఫ్రాంక్లిన్ టెంపుల్ రన్ అదా నీ డేటా సెంటర్ లు అమర్ రాజా బ్యాటరీస్ వంటి ఎన్నో పరిశ్రమలు వెనక్కి వెళ్లిపోయాయని అన్నారు. పరిశ్రమలకు గత ప్రభుత్వం పై నమ్మకం లేని






పరిస్థితులని తిరిగి కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక పరిశ్రమలు ముందుకు వస్తున్నాయని రానున్న రోజుల్లో మన బిడ్డల భవిష్యత్తు బంగారు బాటకానుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రపంచ చిత్రపటంలో బెస్ట్ రాష్ట్రంగా నిలుపుతామని అన్నారు. కార్యక్రమంలో జాఫర్ షరీఫ్, మైనుద్దీన్, నన్నేసాహెబ్, ఇంతియాజ్, రబ్బాని, జాఫర్, నౌషాద్, ఖలీల్, కాలేశా, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై సిబ్బంది సిద్ధత వంటి అంశాలపై సమీక్షలు

**రాజమహేంద్రవరం, జూలై 12(ఎల్లో సింగం**

తూర్పు గోదావరి జిల్లా డీఎంఅండ్‌హెచ్ఓ డా. కె. వెంకటేశ్వరావు శనివారం దోసకాయలపల్లి, కొరుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయా కేంద్రాలలో ఆరోగ్య కార్యక్రమాల అమలు, ఐ వి ఆర్ ఎస్ (%×ఎ=రూ%) వ్యవస్థపై ప్రజల అభిప్రాయాలు, సీజనల్ వ్యాధులపై సిబ్బంది సిద్ధత వంటి అంశాలపై సమీక్షలు నిర్వహించారు. ఫీల్డ్ స్థాయిలో ఆరోగ్య కార్యక్రమాల, వైద్య సేవల అమలును సమీక్షిస్తూ, అవసరమైన మందుల నిల్వలు, తదితర అంశాలను పరిశీలించారు. అలాగే ఐ వి ఆర్ ఎస్ వ్యవస్థ పనితీరు, ప్రజల ఫీడ్‌బ్యాక్ వ్యవస్థలు ఎలా పనిచేస్తున్నాయో అవగాహన కలిగి, మరింత మెరుగుదల కోసం సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా సిబ్బందికి రోజువారీ అవుట్‌పేషంట్ సేవల హాజరు మెరుగుపరచడం, ప్రసవాల నిర్వహణలో నాణ్యత పెంపొందించడం, విధి సమయాలు పాటించడం, రోగులకు మర్యాదపూర్వకంగా స్పందించడం, సిబ్బంది మధ్య సమన్వయం పెంపొందించడం, ప్రొఫెషనల్ ప్రవర్తన కలిగి ఉండాలంటూ సూచించారు. రెగ్యులర్‌గా ఓపీ సేవలు, ల్యాబ్ పరీక్షలు సమయానికి నిర్వహించాలని పేర్కొన్నారు. డీఎంఅండ్‌హెచ్ఓ గారు స్వయంగా రోగులతో సంభాషించి, ఆసుపత్రిలో అందుతున్న సేవల నాణ్యతపై, సిబ్బంది ప్రవర్తనపై వారి అభిప్రాయాలను సేకరించారు. ప్రజల స్పందన సాధారణంగా సానుకూలంగా ఉండడం గమనార్హం. ప్రాథమిక మరియు పట్టణ ఆరోగ్య కేంద్రాల పనితీరుపై నిరంతర మానిటరింగ్ కొనసాగించబడుతుందని, ఆసుపత్రుల పట్ల ప్రజల నమ్మకాన్ని పెంపొందించేఆసుపత్రుల పట్ల ప్రజల నమ్మకాన్ని పెంపొందించే దిశగా తగిన చర్యలు తీసుకుంటామని డా. వెంకటేశ్వరావు తెలిపారు. జిల్లా ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

# నటుడు కోట శ్రీనివాసరావు మృతి

**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి..**



దాదాపు 750చిత్రాల్లో నటించడం జరిగింది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో బీజేపీ ఎమ్మెల్యే గా విజయవాడ తూర్పు లో చేశారు కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్న ఆయన, ఈ రోజు తెల్లవారుజామున 4 గంటలకు హైదరాబాద్‌లోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు.

# ఏపీఎల్ సీజన్ -4 మారుమూల ప్రాంతాల క్రికెట్ క్రీడాకారులకు చక్కటి అవకాశం

**- ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ సుజయ్ కృష్ణ రంగారావు , ఏసీఏ సెక్రటరీ సానా సతీష్ బాబు**

**- ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో ఏపీఎల్ సీజన్ -4 ప్రీ ప్లానింగ్ పై మీడియా సమావేశం**

**- ఆగస్టు 8 నుంచి ఏపీఎల్ సీజన్-4 మ్యాచ్ లు ప్రారంభం**

**- ఏపీఎల్ సీజన్ -4 లో 25 మ్యాచులు వైజాగ్ స్టేడియంలోనే 25 మ్యాచులు**

**- ఈ నెల 14 వ తేదీన రాడిషన్ బ్లూ లో ఏపీఎల్ సీజన్ -4 క్రికెట్ ప్లేయర్స్ అక్షన్**

**- ఐపీఎల్ మ్యాచులు ఆర్గనైజ్ చేసిన టీమ్ తోనే ఏపీఎల్ -4 నిర్వహణ**

**- ఏసీఏ ఆధ్వర్యంలో త్వరలో వుమెన్ టీ- ట్వంటీ లీగ్ ఏర్పాటు**






బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :

గతంలో నిర్వహించి న ఏపీఎల్ మూడూ సీజన్ల కంటే ఏపీఎల్ సీజన్ 4ను చాలా ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్నాము. క్రికెట్ లో కొత్త టాలెంట్ ను ప్రోత్సహించడానికి ఆంధ్రా ప్రీమియర్ లీగ్ ఒక చక్కటి వేదిక గా నిలుస్తుందని ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ సుజయ్ కృష్ణ రంగారావు , ఏసీఏ సెక్రటరీ, రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు అన్నారు. ఆంధ్రా ప్రీమియర్ లీగ్ సీజన్-4 కి సంబంధించి పూర్తి వివరాలు తెలియజేసేందుకు ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ రావు వెంకట సుజయ్ కృష్ణ రంగారావు , ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ , రాజ్య సభ ఎంపీ సానా సతీష్ బాబు శనివారం నగరంలోని ఏసీఏ వి.డి.సి.ఎ ఇంటర్నెషనల్ క్రికెట్ స్టేడియం లో మీడియా సమావేశం నిర్వహించారు. ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ రావు వెంకట సుజయ్ కృష్ణ రంగారావు మాట్లాడుతూ ఆగస్టు 8 నుంచి ప్రారంభం కానున్న ఏపీఎల్ సీజన్-4 మ్యాచ్ లు ఐపీఎల్ తరహాలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వున్న క్రికెట్ ప్లేయర్స్ టాలెంట్ ను వెలికి తీయటానికి ఏపీఎల్ వంటి టోర్నమెంట్ లు దోహదపడతాయన్నారు. గతంలో ఫ్రాంచైజీల ఫీజు 75 లక్షలు వుండగా, ఆ ఫీజు రూ.2 కోట్లకు పెరిగిందన్నారు. ఎపీఎల్-4 కి 7 ఫ్రాంచైజీ లు ముందుకొచ్చాయని, గతంలో 6 ఫ్రాంచైజీలు మాత్రమే వున్నాయన్నారు. ఏపీఎల్ -3 సీజన్ లో 430 మంది ప్లేయర్స్ వేలంలో పాల్గొనగా, ఇప్పుడు 520 మందికి పూల్ పెంచడం జరిగిందన్నారు. వేలం లో పాల్గొనే ప్లేయర్స్ ను 4 కేటగిరీలో విభజించినట్లు చెప్పారు. ఇందులో గ్రేడ్ ఏ లో 21 మంది, గ్రేడ్ బి లో 112 మంది, గ్రేడ్ సి 378 మంది వుంటారని వివరించారు. ఇండియా క్రికెట్ టీమ్ లో, ఐపీఎల్ లో ఆడిన ప్లేయర్స్ సుమారు 9 మంది టాప్ సీడ్ లో వుంటారన్నారు. ఏపీఎల్ సీజన్ -4 కి సంబంధించిన ప్లేయర్స్ అక్షన్ ఈ నెల 14 వ తేదీన రాడిషన్ బ్లూ లో జరుగుతుందన్నారు. మెయిన్ ప్లేయర్స్ ను ఫ్రాంచైజ్ లు రిటేయిన్ చేసుకున్నాయన్నారు.. గత సీజన్ లో 15 మ్యాచ్ లు జరగ్గా, ఈ సీజన్ లో 21 లీగ్ మ్యాచ్లు, 4 ప్లే ఆఫ్స్ మొత్తం 25 మ్యాచులు జరుగుతాయన్నారు. ఈ ఐపీఎల్ లో వైభవ్ సూర్యవంశీ లాంటి యంగ్ ప్లేయర్స్ ఏ విధంగా ప్రతిభ కనబరిచారో అలాంటి ప్లేయర్స్ నీ వెలికితీసేందుకు ఎపీఎల్ చక్కటి ప్లాట్ ఫామ్ గా ఉపయోగపడుతుందన్నారు. డొమెస్టిక్ క్రికెట్ మ్యాచులు ఆడకుండా ఎంతో మంది క్రికెట్ ప్లేయర్స్ ఐపీఎల్ లో చక్కటి ప్రతిభ చూపించి ఇండియా క్రికెట్ టీమ్ లో స్థానం సంపాదించారు. అలాగే ఎపీఎల్ లో కూడా ప్రతిభ చూపించిన క్రికెట్ ప్లేయర్స్ కు ఆంధ్రా క్రికెట్ టీమ్ ఆడే రంజీ మ్యాచ్ లో అవకాశం కల్పిస్తామన్నారు. ఈ ఏపీఎల్ మ్యాచులు ఒక ప్రముఖ ఛానెల్ లో లైవ్ ప్రసారం చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం ఏసీఏ సెక్రటరీ, రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు మాట్లాడుతూ ఏపీఎల్ సీజన్ -4 లో జరగబోయే 25 మ్యాచులు వైజాగ్ స్టేడియంలోనే జరుగుతాయన్నారు. వచ్చే ఏడాది మంగళగిరి, వైజాగ్ , కడప స్టేడియాల్లో ఏపీఎల్ మ్యాచులు ప్రాంతాల వారీగా నిర్వహిస్తామన్నారు. ఏపీఎల్ లో క్రికెట్ ప్లేయర్స్ కి ఆడే ఛాన్స్ ఎక్కవగా రావటం కోసం మ్యాచులు పెంచటం జరిగిందని, అలాగే ఏపీఎల్ లో ఆడే క్రికెట్ ప్లేయర్స్ ను ప్రోత్సహించేందుకు కొత్తగా నాలుగైదు అవార్డులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఐపీఎల్ నిర్వహించిన టీమ్ తో ఏపీఎల్ -4 ఆర్గనైజ్ చేయిస్తున్నట్లు చెప్పారు. ప్రైజ్ మనీ కూడా భారీగానే వుంటుందన్నారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ తరుపున రాబోయే ఐపీఎల్ సీజన్ లో వైజాగ్ కి మరిన్నీ మ్యాచులు తీసుకురావటానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. వైజాగ్ క్రికెట్ గ్రౌండ్ లో మార్చి రాబోయే ఐపీఎల్ సీజన్ లో వైజాగ్ కి మరిన్నీ మ్యాచులు తీసుకురావటానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. వైజాగ్ క్రికెట్ గ్రౌండ్ లో మార్చినెలలో రెండు ఐపీఎల్ మ్యాచ్ లు ఆడిన క్రికెట్ ప్లేయర్స్ అందరూ స్టేడియం బాగుందని చెప్పటంతో ఎక్కువ మ్యాచులు రావటానికి అవకాశం వుందన్నారు. ఈ స్టేడియంలో ఐసీసీ వుమెన్ వరల్డ్ కప్ కి సంబంధించి 5 క్రికెట్ మ్యాచులు, డిసెంబర్ లో ఇండియా వర్సెస్ సౌతాఫ్రికా వన్డే మ్యాచ్, జనవరిలో ఇండియా వర్సెస్ న్యూజిలాండ్ టీ -ట్వంటీ మ్యాచ్ జరగనున్నట్లు తెలిపారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ లోని మహిళ క్రికెట్ ప్లేయర్స్ ను కూడా ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ఏసీఏ తన సొంత నిధులతో ఆంధ్రా క్రికెట్ వుమెన్ టీ-ట్వంటీ లీగ్ మ్యాచులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ షెడ్యూల్ త్వరలో విడుదల చేస్తామన్నారు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ క్రికెట్ ప్లేయర్స్ కు అన్ని రకాల సదుపాయలు కల్పించి క్రికెట్ లో రాణించేందుకు ప్రోత్సాహం అందిస్తుందన్నారు. ఈ ఏడాది ఏసీఏ నుంచి ఐపీఎల్ కి ఏడెనిమిది మంది క్రికెట్ ప్లేయర్స్ వెళ్లటం జరిగిందని, వచ్చే ఏడాది ఐపీఎల్ కి 15 మందిని పంపించాలనే లక్ష్యంతో ఏసీఏ కృషి చేస్తోందన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఏసీఏ ఉపాధ్యక్షుడు పి.వెంకట రామ ప్రశాంత్, ఏసీఏ కోశాధికారి దండమూడి శ్రీనివాసరావు , కౌన్సిలర్ దంతు గౌరు విష్ణు తేజ్ లతో తదితరులు పాల్గొన్నారు.

# బేబినాయనకు మంత్రి పదవి ?

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :



బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన కు త్వరలో మంత్రివర్గంలో చోటు దక్కనుందన్న టాక్ రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా వినిపిస్తుంది. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో కొందరు మంత్రులు పనితీరుపై ముఖ్యమంత్రి అసహనం వ్యక్తం చేస్తూ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. పనితీరు బాగులేని మంత్రులు ఇకనుండి రోజులు లెక్క పెట్టుకోవాల్సిందేనని సున్నితంగా సీఎం చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. ఈ దశలో కొందరు మంత్రులకు ఉద్వాసన తప్పదన్న ఊహాగానాలు రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతుంది. ఈ క్రమంలో బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన కు మంత్రి పదవి అవకాశం ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇటీవల ఎమ్మెల్యేల పనితీరుపై సర్వే జరిగిందన్న ప్రచారం వాట్సాప్ గ్రూపులో హల్ చల్ చేసింది. ఇందులో బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన గ్రీన్ జోన్ లో సేఫ్ గా ఉన్నట్లు ఆ సర్వేలో వెల్లడయ్యింది. అంతేకాకుండా బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లకు ప్రత్యేక అభిమానం ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అత్యంత రహస్యంగా నిర్వహిస్తున్న సర్వేలు సైతం బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన కు శత శాతం మార్కులు ఉన్నట్లు సమాచారం. 2024 ఎన్నికల్లో కొందరు ఎమ్మెల్యేల గెలుపునకు బేబినాయన పూర్తి బాధ్యత వహించడమే కాకుండా వారి విజయానికి సహకారం అందించారు. ఈ నేపథ్యంలో త్వరలో మంత్రివర్గంలో బేబినాయన కు చోటు ఖాయంగా కనిపిస్తుంది. ఇదే ప్రస్తుతం పొలిటికల్ టాక్ గా వినపడుతుంది....

## గురుకుల పాఠశాలల్లో మిగిలివున్న పరిమితి సీట్ల కు స్పాట్ అడ్మిషన్

విజయవాడ, ఎల్లో సింగం ప్రతినిధి :

డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో 5వ మరియు ఇంటర్మీడియట్ ప్రవేశ ప్రరీక్ష రాసి ఇంకనూ సీట్లు రాని విధ్యార్థిని విద్యార్థుల కు డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల వీరపనేనిగూడెం కృష్ణ జిల్లా నందు బాలురకు మరియు బాలికలకు కలిపి 14.07.2025 న సోమవారం, కేవలం కృష్ణ జిల్లా అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో (బాలికలు: వీరపనేనిగూడెం, బల్లిపర్రు, చల్లపల్లి మోటూరు బాలురు : రుద్రవరం పామర్రు గురుకుల పాఠశాలల్లో మిగిలివున్న పరిమితి సీట్ల కు స్పాట్ అడ్మిషన్ నిర్వహించడం జరుగుతుంది. కృష్ణ జిల్లా అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో (బాలికలు: వీరపనేనిగూడెం, బల్లిపర్రు, చల్లపల్లి మోటూరు బాలురు : రుద్రవరం పామర్రు గురుకుల పాఠశాలల్లో మిగిలివున్న పరిమితి సీట్ల కు స్పాట్ అడ్మిషన్ నిర్వహించడం జరుగుతుంది.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in

# భక్తిశ్రద్ధలతో రంగయ్య గంగానమ్మకు ఆషాడం సారె





**హనుమాన్ జంక్షన్ జులై 12ఎల్లో సింగం న్యూస్.**

బాపులపాడు మండలం రంగయ్య అప్పారావుపేట గ్రామంలో శ్రీ కోదండ రామస్వామి దేవాలయం నుండి గ్రామ దేవత గంగానమ్మకు సారె డప్పు వాయిద్యాలతో గ్రామంలో ప్రధాన వీధులగుండా ఊరేగింపుగా బయలుదేరిన భక్తులు అమ్మవారి నామస్మరణ చేస్తూ గ్రామ పొలిమేరలో ఉన్న జమ్మి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం గ్రామ దేవత గంగానమ్మకు సారెను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ కోదండరామ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ కోశాధికారి పరుచూరి సుకన్య మాట్లాడుతూ గ్రామంలో ఆనవాయితీగా ప్రతి సంవత్సరం గంగానమ్మకు ఆషాడం సమర్పిస్తున్నారని. ఈ సంవత్సరం కోదండ రామస్వామి దేవాలయం నుండి సారె పంపించడం జరిగింది. అమ్మవారికి చీర, రవిక, గాజులు, గోరింటాకు, తిలకం, కాటుక, నెయిల్ పాలిష్, పొంగళ్ళు,చలిమిడి, అరిసెలు, లడ్డు, గారెలు, పూర్ణాలు, ఉండ్రాళ్ళు, పానకం, పులిహోర, పాయసం, దద్దోజనం, పువ్వులు,అరటి పండ్లు, పండ్లు తమలపాకులు, ఖర్జూరం, పసుపు కొమ్ములు, అమ్మవారికి సారెగా పంపించడం జరిగిందని ఆమె తెలియజేశారు. ఈ సందర్భంగా పరుచూరి రామకృష్ణ మాట్లాడుతూ ఆధునిక జీవనవిధానంలో నిత్యం మనిషి ఎదుర్కొనే మానసిక సంఘర్షణలు, ఒత్తిడిలను దూరంచేసి ప్రశాంతతను కల్పించేందుకు, ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక, ధార్మిక చింతన పెంపొందించి తద్వారా సనాతన ధర్మాన్ని పరిరక్షించేందుకు శ్రీ కోదండరామ స్వామి ఆలయం కమిటీ కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ కోదండ రామస్వామి ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు లింగం పిచ్చేశ్వరరావు, ఉపాధ్యక్షులు పొట్లూరి నాగమల్లేశ్వరి, కార్యవర్గ సభ్యురాలు కొల్లిపర రత్న మాణిక్యం, మారుతి రైస్ ట్రేడర్స్ అధినేత పొట్లూరి వెంకటేశ్వరరావు, శ్రీశైలం పొట్లూరి సీతారాం ప్రసాద్, పొట్లూరి శ్రీరామ్మూర్తి, పరుచూరి వెంకట సుబ్బమ్మ, కాట్రగడ్డ కృష్ణకుమారి, కొమ్మినేని విజయలక్ష్మి, సజ్జా రంగవద్దని, దొడ్డపనేని భారతీయ లక్ష్మి, దొడ్డపనేని విమల, దొడ్డపనేని దుర్గ, మున్నంగి శివకుమారి, తుమ్మల దమయంతి, కొల్లిపర భవాని, కొల్లిపర దేవి, కొల్లిపర రంగమ్మ, కొత్తపల్లి ప్రమీల, లింగం జ్యోతి, పరుచూరి రాజేశ్వరి, మల్లాది రేణుకమ్మ, వక్కలగడ్డ లక్ష్మి, నగుళ్ళ అన్నపూర్ణ, నల్లిబోయిన ఈశ్వరమ్మ, నల్లిబోయిన నాంచారమ్మ, కొమ్మినేని శివ, సజ్జా దిలీప్, ఊటుకూరు శేఖర్, కొల్లిపర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## వైసీపీ నేతలను రప్పా రప్పా చేసేశారని టీడీపీ అబ్జర్వర్ కనపర్తి



**అవనిగడ్డ జులై 12ఎల్లో సింగం న్యూస్.**

రాష్ట్ర ప్రజలు ఎన్నికల్లో వైసీపీ నేతలను రప్పా రప్పా చేసేశారని టీడీపీ అబ్జర్వర్ కనపర్తి శ్రీనివాసరావు అన్నారు. శనివారం అవనిగడ్డలో టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు ఆధ్వర్యంలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం జరిగింది. కనపర్తి శ్రీనివాసరావు విచ్చేసి పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవనిగడ్డ వైసీపీ సభలో పేర్ని నానీ వ్యాఖ్యలపై స్పందించారు. బియ్యం అక్రమాల కేసులో ప్రభుత్వానికి రూ.కోటి రికవరీ కట్టిన పేర్ని నానీ కూడా మాట్లాడితే ఎలా? అని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ కు భయపడి ఎన్నికల్లో పోటీ చేయని చరిత్ర పేర్ని నానీ కొడుకును పోటీకి దింపి ఘోర పరాజయం మూట కట్టుకున్నా ఇంకా ఇలాంటి మాటలు మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. జగన్మోహనరెడ్డికి, వైసీపీ నాయకులకు ప్రజల్లో తిరిగే అర్హత లేదన్నారు. కూటమి ప్రభుత్వం క్వాంటం వ్యాలీ, పోలవరం, అమరావతి నిర్మాణాలతో ప్రగతి పథంలో ఉందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ మోపిదేవి, నాగాయలంక, కోడూరు మండల అధ్యక్షులు నడకుదుటి జనార్ధనరావు, మెండు లక్ష్మణరావు, బండే శ్రీనివాసరావు, టిడిపి అవనిగడ్డ టౌన్ అధ్యక్షులు అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగం బాబురావు, నాయకులు షేక్ మొగల్ మురాద్, విశ్వనాథుని మురళీమోహన్, బండే రాఘవ, డేగల రాఘవ, కంచర్ల ఆనంద్, విశ్వనాథపల్లి పాప, గుగ్గిలం శ్యాం కుమార్, అడపా శ్రీను, రావి రత్నగిరి, ఘంటసాల రాజమోహనరావు, అన్నపరెడ్డి రామదాసు, మలిశెట్టి సత్యనారాయణ, లుక్కా వెంకట పిచ్చియ్య, ఉప్పాల ప్రసాద్, కర్రా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

### గ్రోత్ సెంటర్ అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలి

## బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :**

విజయనగరం జిల్లా బొబ్బిలి నియోజకవ ర్గంలో గోత్ సెంటర్ అభివృద్ధికి ప్రాధాన్య త కల్పించాలని బొ బ్బిలి ఎమ్మెల్యే బేబి నాయన అన్నారు. శుక్రవారం విశాఖ కలె క్టరేట్ లో జరిగిన పీ యూసీ సమీక్ష సమా వేశంలో పాల్గొని మాట్లాడారు. విశాఖ నుంచి భోగాపురం ఎయిర్ పోర్ట్ రోడ్డు విస్తరణ చేసి ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలని కోరారు. బొబ్బిలి గోత్ సెంటర్ లో నూతన పరిశ్రమ ల ఏర్పాటుకు మౌలి క సౌకర్యాలు కల్పిం చాలని బొబ్బిలి ఎ మ్మెల్యే బేబినాయన పీయూసీ సమావేశం లో కోరారు.

# చిత్తూరులోని కాజూరులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



**చిత్తూరు జూలై 12/ఎల్లో సింగం**

చిత్తూరు కార్పొరేషన్ పరిధిలోని కాజూరులో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో రాష్ట్ర ,మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి , కలిసి చిత్తూరు పార్లమెంటు సభ్యులు ,దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే ,గురజాల జగన్ మోహన్ ,మాజీ ఎమ్మెల్సీ దొరబాబు ,నగర మేయర్ కుమారి ఆముద ,పుంగనూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ ,చల్లా బాబు, చూడా చైర్ పర్సన్ శ్రీమతి ,కటారి హేమలత,డిప్యూటీ మేయర్ ,రాజేష్ రెడ్డి , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కాజూరు బాలాజీ కాజూరు రాజేష్ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు కాజూరుకి విచ్చేసిన రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పుష్పాలు గజమాలతో కాజూరు ప్రాంత కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రజలు.ఘన స్వాగతంపలికారుసుపరిపాలనలో తొలి అడుగుకార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను పంచుతూ ప్రజా సంక్షేమం కోరి కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను కాజూరు ప్రజలకు వివరించారు ప్రజా ప్రతినిధులు ఇది మంచి ప్రభుత్వం అంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని ప్రశంసించి.మళ్లీ మాకు కూటమి ప్రభుత్వమే కావాలంటూ తమ ఆకాంక్షను కాజూరు ప్రాంత ప్రజలు మంత్రి,ఎంపీ,ఎమ్మెల్యేలకు తెలియజేసారు.

## పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేసిన సుధాకర్



**మచిలీపట్నం :జులై 12ఎల్లో సింగం న్యూస్**

ఈరోజుల్లో పుట్టిన రోజంటే చాలు.. యువత ఫ్రెండ్స్ తో సరదాగా తిరగడం, పార్టీలు చేసుకోవడం అలవాటుగా మారి పోయింది. కానీ, చల్ల పల్లికి చెందిన ఈ యువకుడు మాత్రం తన పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేసి మరొకరికి ప్రాణదానం చేశారు. చల్లపల్లి నుండి మచిలీపట్నం వెళ్లి మన అవనిగడ్డ బ్లడ్ డోనార్స్ గ్రూప్ ద్వారా రక్తదానం చేసి, తన పుట్టినరోజును ఈ విధంగా సెలబ్రేట్ చేసుకుంటున్నాను అని చెప్పారు దేసు వెంకట సుధాకర్ గారు. ఇప్పటికి 3 సార్లు రక్తదానం చేశానని, భవిష్యత్తులో మరిన్నిసార్లు రక్తదానం చేస్తానని సుధాకర్ తెలిపారు. ధన్యవాదాలు సుధాకర్